



# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 11-09-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 315 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కరోనాను అంత తేలిగ్గా తీసుకోకండి

### ప్రధాని మోదీ



దిల్లీ : దేశంలో కరోనా కల్లోలం కొనసాగుతున్న వేళ ప్రజలంతా మాస్కులు ధరించి, భౌతికదూరం పాటించాలని విజ్ఞప్తి చేశారు. కరనా వైరస్‌ను అంత తేలిగ్గా తీసు కోవద్దన్నారు. బిహార్‌లో రూ.20,050 కోట్లతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, తదితర కార్యక్రమాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ప్రధాని ఈ కీలక సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ అభివృద్ధి చేసేవరకు జాగ్రత్తగా ఉండాలని, రెండు గజాల దూరం పాటించాలన్నారు. కుటుంబంలోని వయో వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయొద్దని కోరారు.

భారత్‌లో బుధవారం ఒక్కరోజే 11,29,756 శాంపిల్స్ పరీక్షించగా.. 95,735 పాజిటివ్ కేసులు వచ్చాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 44,65,863కి చేరినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. కరోనా బాధితుల్లో 34,71,784మంది కోలుకొని డిశ్చార్జి కాగా.. 75,062 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశంలో ప్రస్తుతం 9,19,018 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రికవరీ రేటు 77.7శాతంగా ఉండగా.. మరణాల రేటు 1.7శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 5,29,34,433 శాంపిల్స్‌ను పరీక్షించారు.

మరోవైపు, ప్రధాని మోదీ నాయకత్వంలో మంచి ప్రణాళికతో కరోనాపై యుద్ధం చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. వ్యాక్సిన్ వచ్చేవరకు అవసరమైన నియంత్రణ చర్యలు పాటించాలని ప్రజలను కోరుతున్నామని చెప్పారు. కరోనా వైరస్ మానవాళికి పెను సవాల్‌గా మారిందన్న అమిత్ షా.. మంచి ప్రణాళికతో అడ్డుకొనేందుకు కృషిచేస్తున్నామన్నారు.

69 శాతం మరణాలు ఆ ఐదు చోట్లే..!

దేశంలోని క్రియాశీల కేసుల్లో దాదాపు 74శాతానికి పైగా తొమ్మిది రాష్ట్రాల్లోనే నమోదై నట్టు కేంద్రం తెలిపింది. అలాగే, దేశంలోని మొత్తం మరణాల్లో 69శాతం మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, దిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నట్టు వెల్లడించింది.

భారత్‌లో ఇప్పటివరకు నమోదైన మొత్తం కేసుల్లో కూడా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, యూపీలే అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి.

## రైతుల ఆదాయం రెట్టింపు కావాలి

### మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ వల్ల రైతులు తమ ఉత్పత్తులు దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చు

### రైతు భరోసా కేంద్రాలు ఫంక్షనింగ్‌లోకి రావాలి

### ఆర్‌బీకేలను బలోపేతం చేసేందుకు తగిన మౌలిక సదుపాయాలు

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి : మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ వల్ల రైతులు తమ ఉత్పత్తులు దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రైతు తన పంటను అమ్ముకోవాలంటే జనతా బజార్లు అందుబాటులోకి రావాలి. రైతు భరోసా కేంద్రాలు ఫంక్షనింగ్‌లోకి రావాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాల పక్కన దాదాపు రూ.6 వేల కోట్లతో మల్టీపర్పస్ ఫెసిలిటీస్ ఏర్పాటుపై చర్చ జరిపారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ - మార్కెటింగ్ మల్టీపర్పస్ ఫెసిలిటీస్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు అన్నీ కూడా ఆప్కాబ్ ద్వారా నాబార్డ్‌కు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆర్‌బీకేలను బలోపేతం చేసేందుకు తగిన మౌలిక సదుపాయాలు ఉండాలన్న సీఎం వైఎస్ జగన్ మెటీరియల్, సీడ్స్, ఫర్టిలైజర్స్ అన్నీ నాణ్యతగా ఉండాలన్నారు.. రైతు భరోసా కేంద్రాల వద్ద మొత్తం 13 రకాల సదుపాయాల కల్పన. అవీ.. గోదాములు, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్, కలెక్షన్ సెంటర్స్, కోల్డ్ రూమ్‌లు -స్టోరేజిలు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, అసేయింగ్ ఎక్విప్‌మెంట్, జనతా బజార్లు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, సెలక్టెడ్ గ్రామాల్లో ఆక్వా ఇన్‌ఫ్రా, సెలక్టెడ్ గ్రామాల్లో క్యాటిల్ షెడ్స్, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు, (ప్లాస్మా దానం చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ)

**ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు:**

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీ) ను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జరిపిన సమీక్షలో పీఏసీఎస్‌ల ముందున్న సవాళ్ళు, పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా గోదాముల వద్దే జనతా బజార్లు ఏర్పాటు చేయడంపై అనుకూలతలు, ప్రతికూలతలపై అధ్యయనం చేసి నివేదిక సిద్ధం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. పీఏసీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దీనిపై ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశంపై ఆర్థికశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. .



**ఈ- క్రాపింగ్:**

పంటల ఈ-క్రాపింగ్ వల్ల వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం నమోదవుతుందని తెలిపిన వైఎస్ జగన్ దాని వల్ల పంటలకు బీమా ప్రీమియమ్ చెల్లింపుతో పాటు, వాటికి గిట్టుబాటు ధర కల్పన, పంట నష్టం జరిగితే పరిహారం చెల్లింపు వంటివి ఎంతో సులభతరం అవుతాయని తెలిపారు. అలాగే పలు అనేక అంశాలపై చర్చించిన సీఎం వైఎస్ జగన్ ఈ కింది విధంగా పేర్కొన్నారు.

**రైతులు సంక్షేమం:**

రైతులకు వీలైనంత వరకు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలనే అంశంపై దృష్టి పెట్టాలి. రైతుల ఆదాయం రెట్టింపు కావాలి. ఆ ప్రక్రియలో ఈ-మార్కెట్ ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి రావాలి.ప్రతీ అంశం కూడా ఒకదానికొకటి కనెక్ట్ కావాలి. రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గాలి. మరోవైపు వారి పంటలకు

తరువాయి 2లో..

## రాఫేల్ రాకతో భారత్, ఫ్రాన్స్ మధ్య బంధం బలోపేతం



దిల్లీ: అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో రాఫేల్ యుద్ధ విమానాల ఇండక్షన్ సెర్మనీ జరిగింది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. రాఫేల్ రాకతో భారత్, ఫ్రాన్స్ మధ్య బంధం బలోపేతమైందన్నారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలు కూడా బలపడ్డాయన్నారు. రాఫేల్ కోసం ఎన్నో అవాంతరాలు ఏర్పడ్డాయని, కానీ ప్రధాని మోదీ బలమైన కాంక్ష వల్ల ఇది సాధ్యమైందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, వసుదైక కుటుంబం అన్న సూత్రాలకు రెండు దేశాలు కట్టుబడి ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు. ఈ సూత్రాలనే రెండు దేశాలు ప్రపంచవ్యాప్తం చేస్తున్నాయన్నారు. భారత స్వాతంత్ర్యం తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడినట్లు చెప్పారు. రాఫేల్ ఇండక్షన్ కార్యక్రమంలో ఫ్రాన్స్ రక్షణ మంత్రి ఫ్లోరెన్స్ పాల్గొనడం రెండు దేశాల మధ్య బలమైన రక్షణ భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తోందన్నారు. ప్రపంచ శాంతి కాంక్షతోనే తాము తమ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు రాజ్‌నాథ్ తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా తాము ఎప్పుడూ ప్రవర్తించబోమన్నారు. గోల్డెన్ యారోస్ స్క్వాడ్రన్‌లో రాఫేళ్లు ఓ మెరుపులా మెరుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత వాయుసేనలోకి రాఫేల్ చేరిక యావత్ ప్రపంచానికి అతి పెద్ద, కఠిన సందేశాన్ని ఇస్తుందని రాజ్‌నాథ్ తెలిపారు. మన సార్వభౌమత్వంపై కన్నువేసిన వారికి ఈ యుద్ధవిమానాలు వణుకు పుట్టిస్తాయన్నారు. ప్రస్తుతం సరిహద్దుల్లో ఉన్న వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుంటే, ఈ ఇండక్షన్ ఎంతో కీలకమైందన్నారు. ఇటీవల తాను విదేశీ టూర్‌కు వెళ్లానని, అక్కడ భారత్ అభిప్రాయాన్ని సుస్పష్టం చేసినట్లు రాజ్‌నాథ్ తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లో తమ భూభాగాన్ని వదులుకునేది లేదని తేల్చిచెప్పినట్లు గుర్తు చేశారు. భారతీయ వాయుదళానికి కంగ్రాట్స్ చెబుతున్నానని, కానీ సరిహద్దుల్లో ఉన్న పరిస్థితులు దురదృష్టకరమని, ఎల్ఏసీ వద్ద మీరు చేపట్టిన చర్యలు మీరెంత కట్టుబడి ఉన్నారో చెబుతుందని రాజ్‌నాథ్ తెలిపారు. ఫార్వర్డ్ బేస్‌ల వద్ద ఐఏఎఫ్ దళాలు చాలా వేగంగా తమ ఆయుధ సంపత్తిని చేర్చాయని, దీంతో వాయుదళం ఎంత సంసిద్ధంగా ఉందో తెలుస్తోందన్నారు.

## 10,175 పాజిటివ్ కేసులు..68 మరణాలు

### ఏపీలో కొనసాగుతున్న కరోనా ఉద్ధృతి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసుల తీవ్రత కొనసాగుతూనే ఉంది. ఒక్కరోజు వ్యవధిలో 72,229 నమూనాలను పరీక్షించగా 10,175 మందికి కరోనా సోకినట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య 5,37,687కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది. గత 24 గంటల్లో కరోనాతో చికిత్స పొందుతూ 68 మంది మృతిచెందారు. చిత్తూరు జిల్లాలో 9 మంది, కడపలో 9, నెల్లూరు 9, కృష్ణా 7, ప్రకాశం 7, అనంతపురం 6, తూర్పుగోదావరి 5, పశ్చిమగోదావరి 5, శ్రీకాకుళం 4, విశాఖపట్నం 4, గుంటూరు 2, విజయనగరంలో ఒకరు మరణించినట్లు బులెటిన్‌లో పేర్కొన్నారు. తాజా మరణాలతో కలిపి ఇప్పటి వరకు రాష్ట్రంలో మృతిచెందిన వారి సంఖ్య 4,702కి చేరింది. ఒక్కరోజులో 10,040 మంది కొవిడ్ నుంచి కోలుకోగా.. ఇప్పటి

తరువాయి 2లో..






## భీమిలి ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు కృషి

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కొరకు పరిశ్రమలను స్థాపించేందుకు కృషి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన నియోజక వర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూట్ మిల్లు సమస్య పరిష్కరించటంతో పాటు స్థానికంగా మరిన్ని కంపెనీల ఏర్పాటుతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయన్నారు. కార్మికుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి

తరువాయి 2లో..

## బాబువి నిన్న కుల, నేడు మత రాజకీయాలు

### వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు



తాడేపల్లి : అంతర్వేది రథం దగ్ధం విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పందించిందని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. గురువారం ఆయన మీడియో మాట్లాడుతూ.. ఈ ఘటనలో ఎవర్నీ ఉపేక్షించాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు. దీన్ని చంద్రబాబు లాంటి వారు రాజకీయాలకు వాడుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. నిన్నటి వరకు కుల రాజకీయాలు చేసి, నేడు మత రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వారి ఆశలు నెరవేరవని, ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా సంఘటనపై స్పందించిందని గుర్తు చేశారు. అధికారులను సస్పెండ్ చేసి విచారణ కొనసాగిస్తోందని తెలిపారు. కొత్త రథానికి నిధులు కూడా కేటాయించిందని చెప్పారు. ఆనాడు చంద్రబాబు సమక్షంలోనే గోదావరి పుష్కరాల్లో 29 మంది చనిపోతే ఎవరిపై చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. విజయవాడలో దేవాలయాలను కూల్చి వేసింది మర్చిపోయారని అనుకుంటున్నారా అని మండిపడ్డారు. ఆ రోజు పరిశీలనకు వచ్చిన స్వామీజీలను అరెస్ట్ చేసింది చందబాబు కాదా అని

తరువాయి 2లో..

# విశాఖలో మాదక ద్రవ్యాల కలకలం



కంచరపాలెం : విశాఖ లో మాదక ద్రవ్యాలను విద్యార్ధులకు అమ్మేందుకు యత్నిస్తున్న ఓ వ్యక్తిని అరిలోవ పోలీసులు అరెస్టు చేసారు . ఇందుకు సంబందించి అరిలోవ సి.ఐ ఇమాన్యుల్ రాజ్ గురువారం స్టేషన్ లో వివరాలు వెల్లడించారు . లాసన్స్ బే కాలనీ కి చెందిన సరిపల్లి వర్మరాజు(26) తెన్నేటి పార్కు వద్ద మాదక ద్రవ్యాలు పేకట్లను విక్రయించేందుకు వేచి చూస్తున్న సమయంలో సమాచారామానందుకున్న పోలీసు అదుపులోకి తీసుకున్నారు.

వర్మరాజు తన ద్విచక్ర వాహనం పై మాదక ద్రవ్యాలను జోడుగుల్ల పాలెం తెన్నేటి పార్క్ వద్ద అరుకు వ్యాలీ కాఫీ షాప్ ఎదురుగా ద్రవ్యాలను విక్రయించేందు వేచి ఉన్న క్రమంలో పోలీసు అతడిని అదుపులోకి తీసుకునేందు ప్రయత్నించారు .

ఈక్రమంలో పోలీసు ల రాకను గుర్తించిన వర్మరాజు ద్విచక్ర వాహనం పై అక్కడినుండి తప్పించుకునే ప్రయత్నం చేసాడు . దింతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు లు అతడిని అదుపులోకి తీసుకున్నారు . అతడి వద్ద



నుంచి ఐదు పూర్తి ఎల్ ఎస్ డి బ్లాట్ లు, సగం ఉన్న మరోఎల్ ఎస్ డి బ్లాట్ ను, 200 మిల్లీ గ్రాముల ఎడిఎంఎ(చిన్న గులాబీ రంగు ముక్క) కెప్టెన్ గోగొ ప్లస్ టిప్స్ ఓసిబి షీట్లు, శ్యామ్ సంగ్ ఎ-70 చరవాణి, హెూండ్ యాక్టివా మోటార్ సైకిల్ ను పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు .అలాగే

199.19 గ్రాముల గంజాయి ఎనిమిది చన్న జిప్ లాక్ బ్యాగులలో కూడా సీజ్ చేసి అతడిని అరెస్ట్ చేసినట్లు పోలీసు లు వెల్లడించారు .

## హిందువులపై దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము

**- బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పోతుగుంట రమేష్ నాయుడు**



రాజంపేట : అంతర్వేది రథం దగ్ధం మరియు వరుసగా హిందూ దేవాలయాల పై దాడుల నేపథ్యంలో, హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం,కనీస రక్షణ కల్పించని ఈ రాష్ట్ర ప్రభుత్వం పై లిభారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం కడప జిల్లా రాజంపేట పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి11గ నుండి 12గ వరకు నిరసన దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొద్ది నెలలుగా హిందూ ఆలయాలపై హిందువులపై దాడులను తీవ్రంగా బిజెపి వ్యతిరేకిస్తున్నది అలాగే దోషులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమ్మినేని విజయేంద్ర బాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వై. సురేష్ రాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు ఎం వెంకట సుబ్బయ్య నాయుడు , పట్టుపోగుల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్మా దానం చేయండి మరొకరి ప్రాణాలు కాపాడండి....

**కోవిడ్ నుంచి సంపూర్ణంగా కోలుకున్న ప్రతి ఒక్కరు ప్లాస్మా ఇచ్చేందుకు ముందుకు రావాలి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్ బి. అంజాద్ భాషా**

**జాయింట్ కలెక్టర్ ( అభివృద్ధి) సాయికాంత్ వర్మ**

కడప : కొవిడ్ నుంచి సంపూర్ణంగా కోలుకున్న ప్రతి ఒక్కరూ ప్లాస్మా ఇచ్చి మరొకరి ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్బి . అంజాద్బాష, జాయింట్ కలెక్టర్ ( అభివృద్ధి) సాయికాంత్ వర్మ లు పేర్కొన్నారు. గురువారం రిమ్స్ ఆస్పత్రిలో రాష్ట్రఉప ముఖ్య మంత్రి వర్యులు ఎస్ బి. అంజా ద్బాష, జాయింట్ కలెక్టర్ ( అభివృద్ధి) సాయి కాంత్ వర్మతో కలిసి ప్లాస్మా తెరఫి కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్లాస్మా డొనేట్ చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ కరోనా వల్ల చాలా మంది ప్రజలు బాధపడుతున్నారన్నారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా కట్టడికి అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి కరోనా కట్టడికి ప్రతిరోజు రాష్ట్ర అధికారులతో జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, కరోనా రోగులు సంపూర్ణంగా కోలుకోవాలనే ఉద్దేశంతో ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అయినా పర్వాలేదని ఒక మంచి ఆలోచనతో ముందుకు వెళుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని కోవిడ్ సెంటర్లలో ప్లాస్మా తెరఫీ కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేడు రిమ్స్ ఆస్పత్రిలో ప్లాస్మా కేంద్రాన్ని ప్రారంభించి మొదటిసారిగా నేనే ప్లాస్మాను డొనేట్ చేయడం జరిగిందన్నారు. కావున కోవిడ్ నుంచి సంపూర్ణంగా కోలుకున్న ప్రతి ఒక్కరు తప్పకుండా ప్లాస్మా డొనేట్ చేసి మరొకరి ప్రాణాలు కాపాడాలన్నారు. కరోనా నుంచి సంపూర్ణంగా కోరుకున్న వారిలో ఆంటీ బాడీస్ డెవలప్ అయ్యి ఉంటాయన్నారు. కావునా కరోనాతో సీరియస్ గా ఉన్న వారికి, ఆక్సిజన్ మీద ఉన్నవారికి, క్రిటికల్ గా వెంటిలేటర్ పైన ఉన్న వారికి, ఈ యాంటీ బాడీస్ కలిగిన ప్లాస్మాను ఎక్కించినట్లయితే కచ్చితంగా కరోనా రోగుల ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. కరోనా నుంచి సంపూర్ణంగా కోరుకున్న వారికి రెండు వారాల తర్వాత రక్త పరీక్ష నిర్వహించి అందులో యాంటీబాడీస్ డెవలప్ అయ్యాయని నిర్ధారించిన తర్వాత వారి నుంచి ప్లాస్మాను తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి మంచి కార్యక్రమానికి సహకరించి మన జిల్లా ను కరోనా రహిత జిల్లాగా తీర్చిదిద్దేం దుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ లవన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కోటేశ్వరి, రిమ్స్ ప్రిన్సిపల్ వరలక్ష్మి, ఆర్ ఎం. డాక్టర్ కొండయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు దాసరి శివప్రసాద్, 31 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో మిధిలాపురి వుడా కాలనీ 11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఇతర మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రెవిన్యూ కాలనీ, ఎం జె ఆర్ లేఅవుట్, ఎన్టీఆర్ హుద్ హుడ్ బ్లాక్స్, రామరాజు లేఅవుట్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యవసాయ, జలవనరుల శాఖలు సమన్వయంతో పనిచేయాలి



శ్రీకాకుళం : వ్యవసాయ, జలవనరుల శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. వ్యవసాయ, జలవనరుల శాఖలతో కలెక్టర్ నివాస్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో ప్రస్తుత పంటలు, సాగునీటి అవసరాల పరిస్థితిపై గురువారం సమీక్షించారు. పరిస్థితులు తక్షణమే చక్కదిద్దేందుకు అన్ని అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏ రోజుల్లో ఏ ప్రాంతానికి నీరు వస్తుందో రైతులకు ముందుగా తెలియజేయాలని ఆయన ఆదేశించారు. పెండింగ్ పనులు ఉంటే ముందుగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి పారుదలకు ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో లస్కర్లను నియమించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. వృత్తి నైపుణ్యంతో అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. కష్ట కాలంలో రైతులకు అండగా ఉండాలని, సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. నీరు ఇవ్వగలమా? లేదా? అని స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. వ్యవసాయ సహాయకులు గ్రామ స్థాయిలో సమాచారం అందించాలని ఆయన అన్నారు. ప్రతి ప్రాంతానికి సాగు నీరు అందుటకు శాయశక్తులా కృషి చేయాలని పేర్కొన్నారు. అనధికారికంగా, అక్రమంగా నీటిని వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2018 సంవత్సరంలో వారాబంది చేపట్టిన విధంగా ప్రస్తుతం చేపట్టాలని ఆయన సూచించారు. శివారు భూముల వరకు అవసరం మేరకు సాగునీరు అందుటకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. సంతబొమ్మాలి, కోటబొమ్మాళి ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించుటకు చర్యలు చేపట్టాలి. పలాస ప్రాంతంలో కొంత మేర ఆలస్యం జరుగుతుందని తెలియజేయాలని ఆదేశించారు.

మాస్కులు ధరించాలి : కోవిడ్ నుండి రక్షణకు మాస్కులు విధిగా ధరించాలని కలెక్టర్ నివాస్ ఆదేశించారు. సమావేశంలో పలుమార్లు అధికారులు మాస్కులు తొలగించడం గమనించిన జిల్లా కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేసారు. మాస్కు ధరించడం వలన 90 శాతం మేర కరోనా నుండి తప్పించుకోవచ్చని పేర్కొన్నారు. విద్యావంతులు, అధికారులు కూడా మాస్కులు తరచూ తొలగించడం సరైన చర్య కాదని అన్నారు. కరోనా భారీన పడకుండా మాస్కు ధారణ ప్రయోజనకరమని ప్రజలకు కూడా తెలియజేయాలని పేర్కొన్నారు. మాస్కులతో పాటు ఫేస్ షీల్డ్ వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో వంశధార ఎస్ఇ పి.రంగారావు, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, వ్యవసాయ, జలవనరుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

### అంబుడ్స్ పర్సన్ నియామకానికి దరఖాస్తు చేసుకోండి

**- డ్వామా పి.డి హెచ్.కూర్మారావు**



శ్రీకాకుళం : జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా అంబుడ్స్ పర్సన్ పోస్టుల నియామకానికి అర్హత గల అభ్యర్ధులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఉన్నత ప్రామాణిక విలువలతో కూడిన న్యాయ / పరిపాలన / సామాజిక సేవల / అకడమిక్ మరియు మేనేజ్ మెంట్ నందు కనీసం 10 సం.ల అనుభవం కలిగిన వారు ఈ పోస్టులకు అర్హులని చెప్పారు. ప్రజలతో / కమ్యూనిటీతో పనిచేసే అనుభవం తప్పనిసరిగా అభ్యర్ధులకు ఉండాలని, స్వంత జిల్లా వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. నియామకం రెండు ఏళ్లపాటు వర్తిస్తుందని, ప్రతీ ఏడాది పనితీరును సమీక్షించి సర్వీసును కొనసాగించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేసారు. నియామక వ్యక్తికి రెండు దఫాలు లేదా 68 ఏళ్ల లోపు వరకు మాత్రమే కొనసాగించబడుతుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. పనిచేసిన వారికి రోజుకు రూ.1,000/-ల గౌరవ భృతిని సిట్టింగ్ ఛార్జీగా నిర్ణయించడం జరిగిందని, గరిష్టంగా రూ.20,000/-లకు మించకుండా భృతి చెల్లించడం జరుగుతుందని అన్నారు. గౌరవ భృతితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియామాలను అనుసరించి అదనంగా ప్రయాణ భత్యములు చెల్లించబడతాయని చెప్పారు. అంబుడ్స్ పర్సన్ నియామకానికి వ్రాత పరీక్ష ఉండబోదని, దరఖాస్తుదారుల మౌఖిక, అంతర్గత మార్కుల ద్వారా అర్హత మేరకు రాష్ట్రస్థాయి కమిటీచే ఎంపికచేయబడిన జిల్లా వారీ ప్యానల్ లిస్టు ఆధారంగా నియామకం ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర కమిటీ సిఫార్సుల మేరకు ఎప్పుడైనా తొలగించే హక్కు కూడా ఉందని స్పష్టం చేసారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సంబంధిత దరఖాస్తును నింపి ఆన్ లైన్ ద్వారా www.nrega.ap.gov.in వెబ్ సైట్ నందు గాని, కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ, పి.వి.యస్.ఎంపైర్, డోర్ నెం.12-47, రిలయన్స్ డిజిటల్ ప్రక్కన, పాటూర్ రోడ్, తాడేపల్లి, గుంటూరు జిల్లా 522 501 కు సమర్పించాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

మొదటి పేజీ తరువాయి

## రైతుల ఆదాయం రెట్టింపు కావాలి

తగిన గిట్టుబాటు ధరలు రావాలి. అప్పుడే వారు సంతోషంగా జీవించగలుగుతారు. ఆ దిశలో ఏ విధంగా రైతలకు మేలు జరుగుతుందో ఆ విధానాలను అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోండి. ఆసరా, చేయూత పథకాలు కూడా మెజార్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తాం.

డైరీ రంగం:

కేవలం పాల ధర పెంచినంత మాత్రాన రైతులకు పూర్తి ప్రయోజనం కలగదు. దానికి అనుబంధంగా చాలా ఉన్నాయి. అందుకే ఆ దిశలో ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. మహిళలకు ఉపాధి కల్పించడం, వారికి ఆదాయం పెంచడం కోసం పలు సంస్థలతో ప్రభుత్వం అవగాహన కుదుర్చుకుంది. ఉపాధి అవకాశాలు కోరుతూ ఇప్పటికే లక్షకు పైగా మహిళల నుంచి దరఖాస్తులు వచ్చాయి.

నాణ్యమైన విద్యుత్ సరఫరా:

క్వాలిటీ పవర్ ఇవ్వాలంటే మీటర్లు ఉండాలి. అప్పుడే ఫీడర్లపై భారం ఎంతో కూడా తెలుస్తుంది. ప్రభుత్వమే నేరుగా రైతుకు ప్రత్యేక అకౌంట్లలో డబ్బు జమ చేస్తుంది. అందువల్ల ఎక్కడా రైతులకు విద్యుత్ బిల్లుల సమస్య ఉండదు. వారిపై ఒక్క రూపాయి కూడా భారం పడదు. వచ్చే 30 ఏళ్ళ వరకూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇదంతా కూడా ఒక విజన్‌తో భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని చేస్తున్న ప్రణాళిక. విజన్ అన్న దానికి ఉదాహరణ: నాడు శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టులను కేవలం కొన్ని వేల కోట్ల రూపాయలతోనే కట్టారు. అదే ఇవాళ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.55 వేల కోట్లు ఖర్చవుతున్నాయి. ఇదే ప్రాజెక్టు మరో 10 ఏళ్లు ఆలస్యం అయితే ఖర్చు రెండింతలు పెరుగుతుంది. అందుకే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తున్నాము.

గోదాముల నిర్మాణం:

గోదాముల నిర్మాణాన్ని ఎప్పుడు ప్రారంభించాలి?. ఎప్పుడు పూర్తి చేయాలి?. బడ్జెట్ నిధులు వంటి అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి. ఆ ప్రణాళికలో జనతా బజార్లను, ఆక్వా రంగాన్ని కూడా కలపండి.

ఈ-మార్కెటింగ్:

ఈ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటుపై మరింత దృష్టి పెట్టండి. ఈ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ వచ్చే ఖరీఫ్ నాటికి సిద్ధం చేయాలి. జనతా బజార్లు, షెడ్యూలింగ్, సెకండరీ ప్రాసెసింగ్‌కు సంబంధించి వెంటనే తగిన ప్రణాళిక సిద్ధం చేయాలి. ఆ తర్వాత పంటలకు కనీస మద్దతు ధరల (ఎమ్మెస్పీ)పై కసరత్తు చేయాలి.

### బాబువి నిన్న కుల, నేడు మత రాజకీయాలు

అని నిలదీశారు. నిన్నటి వరకు పవన్ కల్యాణ్ బాబు బాటలో నడిచారని, నేడు బీజేపీ బాటలో నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరైనా సరే ప్రభుత్వం ఎక్కడ లోపం లేకుండా విచారణ చేస్తోందని వివరించారు. మత రాజకీయాలు చేయాలనుకునే వారి ఆశలు నెరవేరవని తెలిపారు.

## భీమిలి ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు కృషి



చెందుతుందన్నారు. పాదయాత్ర లో ప్రజా సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అన్ని మతాలను వారి విశ్వాసాలను ఆయన గౌరవిస్తారని, రాష్ట్రం ప్రజలందరూ తమ ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నారన్నారు. రేఖవాణిపాలెం పంచాయితీ మరడపాలెం గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మించిన సిసి డ్రైన్స్, మూలకుద్దు గ్రామంలో రూ.70 లక్షల మూలకుద్దు నుంచి శ్రీనగర్ కాలనీ వరకు 1.50 కె.యం. నిర్మించిన సి.సి రోడ్లను ప్రారంభించి, రూ.15 లక్షలతో నిర్మించే ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అందిస్తున్న పోషకాహార కిట్లను గర్భవతులకు, బాలింతలకు అందజేశారు. వార్డు వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నీటి సమస్య ఉందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకొని రావటంతో వెంటనే స్పందించి నీటి సమస్య లేకుండా ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఫోర్త్ టౌన్ పరిధిలో భారీగా గుట్కా నిల్వలు స్వాధీనం ...



కంచరపాలెం : నిషేధిత గుట్కాను ఒడిశా నుంచి వివిధ మార్గాల ద్వారా తెప్పించి నగరంలో పలు షాపులకు విక్రయించేందుకు ఇంట్లో భద్ర పరచిన గుట్కా నిల్వలను ఫోర్త్ టౌన్ పోలీస్ లు గుర్తించారు .

ఈమేరకు అక్కయపాలెం షాదీఖానా సమీపంలోని ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లలో రమేష్ అనే వ్యక్తి గత కొన్నాళ్లగా గుట్కా నిల్వలు కలిగి వున్నాడన్న సమాచారంతో అతడి ఇంట్లో గురువారం పోలీసు లు సోదాలు నిర్వహించారు . తనిఖీలలో 14 బస్తాలు ( వివిధ ప్యాకెట్ల రూపంలో ) కనిపించాయి . వాటిలో ఏడు ప్యాకెట్లు నిషిద్ధ గుట్కా సరకు ఉన్నట్టు తేలింది .

ప్రస్తుతం రమేష్ ను అదువుకోకి తీసుకున్న పోలీసు లు అతడిని విచారిస్తున్నారు .

టూటౌన్ పీఎస్ పరిధిలోని గుర్నాథ్ రెసిడెన్స్ సమీపంలో కూడా గుట్కా భద్రపర్చుతున్నట్టు కనుగొన్నారు . దీంతో టూటౌన్ పోలీసులు సైతం గుట్కా నిల్వల కోసం గాలిస్తున్నారు . ఇదిలా ఉంటే గతంలోనూ రమేష్ ఇదే తరహాలో అక్రమ రవాణాకు పాల్పడినట్టు గుర్తించామన్నారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ .ఐ శ్రీనివాసరావు తెలిపారు .



ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ను గౌరవ పూర్వకంగా క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసిన డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వడ్డీ సుందర్, ఏవో రఘుబాబు, ఎం.వి.ఐ వేణుగోపాల్ తదితరులు.

# వైయస్ఆర్ సంపూర్ణ పోషణ అద్భుత పథకం

## - విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు బి.పద్మావతి

ఆరిలోవ : 8వ వార్డు పరిధిలోగల అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు వైయస్సార్ సంపూర్ణ పోషకాహారం ని విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు బి పద్మావతి తన చేతుల మీదగా అందించారు .ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంలో భాగంగా వైయస్ఆర్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ పథకాలను అమలు చేస్తుండటం ఎంతో హర్షణీయమని అన్నారు. ఈ పథకం ద్వారా సుమారు 30 లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ప్రయోజనం చేకూరుతుందని, దీని కోసం 1863.11 కోట్లు వెచ్చిస్తోందని ఆమె తెలిపారు . పౌష్టికాహారం లోపం వలన తలెత్తే సమస్యలను, వ్యాధులను ఈ సంపూర్ణ పౌష్టికాహారం ద్వారా నివారించవచ్చునని, పేద బడుగు బలహీన వర్గాల కోసం కొండంత అండనిచ్చే భరోసాను అందించే ఈ వినూత్న పథకాలను అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరొకసారి పేదల పక్షం, ముఖ్యంగా మహిళా పక్షపాతి అని రుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది రమణమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



### పోలీసు సిబ్బందికి మోటార్ పంపు పంపిణీ చేసిన

# "పట్టాసి ఫౌండేషన్"



అరకు : నిత్యం ప్రజల మధ్యే ఉంటూ కరోనా కాలంలో ఫ్రంట్ వారియర్స్ గా ఎన్నో సేవలను అందించే పోలీసులకు ఏజెన్సీ ప్రాంతంలో అనునిత్యం సేవలందిస్తున్న పట్టాసి ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి స్థానిక అరకులోయ పోలీసు సిబ్బంది నీటి సమస్యతో బాధపడుతున్నారని తెలిసి పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడయ్య కి సబ్మెర్సిబుల్ మోటర్ ను పట్టాసి ఫౌండేషన్ వారు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పి.పి నారాయణ,జగ్జీవన్ రావ్, చలపతిరావు,సునీల్,శ్యామ్, సుందర్ రావు,బుజ్జి, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడయ్య మాట్లాడుతూ, అనునిత్యం గిరిజనులకు ఎన్నెన్నో సేవలందిస్తున్న పట్టాసి ఫౌండేషన్ వారు మా పోలీసులకు మంచి నీటి మోటర్ ను అందించినందుకు పోలీసుశాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు లాక్ డౌన్ సమయంలో ప్రజలకు పట్టాసీ ఫౌండేషన్ వారు చేసిన కార్యక్రమాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని పట్టాసి పౌండేషన్ వారికి ప్రత్యేకంగా అభినందించారు.

### జూట్ పరిశ్రమను కాపాడాలంటూ

# సిఐటియు నిరసన



భీమునిపట్నం: చిట్టివలస జూట్ పరిశ్రమను కాపాడాలంటూ చిట్టివలస జ్యూట్ మిల్స్ మెకానికల్ వర్కర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సి ఐ టి యు) ఆధ్వర్యంలో స్థానిక జంక్షన్లో గురువారం కోవిడ్ - 19 నిబంధనలకు లోబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరావు మాట్లాడుతూ, పురాతనమైన జూట్ పరిశ్రమను కాపాడాల్సిన ప్రభు త్వం, కొన్ని కార్మిక సంఘాలను లోబర్చుకొని, యాజమాన్యంతో కుమ్మక్కై మిల్లును శాశ్వతంగా మూసివేసేందుకు సహకరించడం దుర్మార్గమని విమర్శించారు. కొన్ని కార్మిక సంఘాలు చేస్తున్న తప్పుడు వాదనలకు, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు పలకడం హేయ మైన చర్య అని ఖండించారు. లేబర్ కోర్టు తీర్పును అనుసరించి కార్మికులకు లాకౌట్ కాలంలో రూ.450 కోట్లు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.25 కోట్లు చెల్లింపులకు యాజమాన్యం సిద్ధ పడడం అన్యాయమన్నారు. కార్మికులకు చట్టప్రకారం చెల్లింపులు జరపకుండా, మిల్లు లోని యంత్రాలను తరలించినా, మిల్లుకు సంబంధించిన ఆస్తులు అమ్మేందుకు ప్రయత్నించి నా, కార్మిక వర్గం నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు ఎస్ అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి రవ్వ నరసింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలను రక్షించాలి



మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధిలో గురువారం పోతినమల్లయ్య పాలెం చివరి బస్ స్టాప్ వద్దగల శ్రీ శృంగేరి పీఠం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భారతీయ జనతా పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో అంతర్వేదిలో లక్ష్మి నరసింహస్వామివారి రథం పై జరిగిన విధ్వంస కాండకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేశారు. మరియు హిందూ దేవాలయాలను రక్షించాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మరియు భీమిలి ఇంచార్జ్ ప్రమోద్ చక్రవర్తి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేదుల దక్షిణా మూర్తి, జనసేన వార్డు అధ్యక్షులు సంతోష్ నాయుడు బిజెపి జనసేన కార్పొరేటర్ ఉమ్మడి అభ్యర్థి పోతిన అనురాధ, బీజేవైఎం నాయకులు సత్య ప్రసాద్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి ప్రశాంతి, అధ్యక్షులు కన్ని రామ్ కుమార్, రాంప్రసాద్, పెండ్యాల శ్రీనివాస్, పిల్ల ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే 7వ వార్డ్ పరిదిలో వాంబేకాలనీలో శివాలయం వద్ద జనసేన పార్టీ 7వ వార్డ్ అభ్యర్థి నాగోతి అమరావతి ఆధ్వర్యంలో హిందూ దేవాలయాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి 7వ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్ రావు, జనసేన నాయకులు సంతోష్ బరాటం,సాగర్ మల్ల, వి.చిన్న, శ్రీను,రాము, కృష్ణ, కనకా, ఉదయ, వీరా మహిళలు కనకమ్మ గారు, అలాగే బిజెపి మహిళ అధ్యక్షులు ఎం డి రజియా గారు, 7వ వార్డ్ జనరల్ సెక్రెటరీ ఫణి కుమార్, అప్పారావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# హిందీ విభాగ విశ్రాంత ఆచార్యులు పి.ఆదేశ్వరరావు మృతి



పరిశోధకులు, రచయిత ఆదేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ విభాగం విశ్రాంత ఆచార్యులు, రచయిత, పరిశోధకులు పి.ఆదేశ్వర రావు మృతిచెందారు. ఆయన ఆంధ్రవిశ్వ విద్యాలయంలో 1969లో ఏయూలో లెక్చరర్గా చేరి 1972లో రీడర్గా, 1984లో ఆచార్యునిగా పదోన్నతి పొంది 1996లో పదవీ విరమణ చేశారు. ఆచార్య ఆదేశ్వర రావు విజిటింగ్ ప్రొఫెసర్గా బెల్జియంలోని యూనివర్సిటీ ఆఫ్ లూవిన్ గెంట్ విశ్వవిద్యాలయంలో 1989 నుంచి 1992 వరకు పనిచేసారు. ఏయూ నుంచి పదవీ విరమణ చేసిన తరువాత ఆచార్య ఆదేశ్వరరావు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాలకు విజిటింగ్ ప్రొఫెసర్గా సేవలు అందించారు. ఆయన పర్యవేక్షణలో 19 మంది పిహెచ్డిలు స్వీకరించారు.

ఆచార్య ఆదేశ్వర రావు రచయితగా 5 పుస్తకాలను రచించారు. మూడు పద్య రచనలు జరిపారు. అనేక జాతీయ అవార్డులను సైతం ఆదేశ్వర రావు అందుకున్నారు. హిందీ నుంచి ఆంగ్లలోనికి 25కి పైగా పుస్తకాలను అనువదించారు. సాహితీ రంగానికి ఆయన విశేష సేవలు అందించారు. ప్రతిష్టాత్మకమైన సాహిత్య అకాడమి అవార్డును, గంగా శరణ్ సింఘ్ పురస్కారాన్ని, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ నుంచి రెండు సార్లు జాతీయ పురస్కారాన్ని ఆచార్య ఆదేశ్వర రావు పొందారు. మరెన్నో అవార్డులను ఆయన స్వీకరించారు. కవిగా, రచయితగా, బహుగ్రంధ కర్తగా, అనువాదకునిగా, సాహితీ విశ్లేషకులుగా ఆచార్య ఆదేశ్వర రావు అంతర్జాతీయ ఖ్యాతిని గాంచారు.

**సంతాపం వ్యక్తం చేసిన ఆచార్య లక్ష్మీ ప్రసాద్....**

తనకు విశ్వవిద్యాలయంలో మార్గదర్శిగా నిలచి తన ఉన్నతికి కారణమైన ఆచార్య ఆదేశ్వర రావు మృతిపట్ల అధికార భాషా సంఘం అద్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తనకు ప్రేరణ గురువు అయిన ఆచార్య ఆదేశ్వర రావు మృతి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# దేశానికి గర్వకారణం ఆచార్య సి.ఆర్ రావు

## 100వ జన్మదిన వేడుకలు నిర్వహణ



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఆచార్య సి.ఆర్ రావు 100వ జన్మదిన వేడుకలు గురువారం ఏయూ గణిత, అనువర్తిత గణిత, సాంఖ్యాక శాస్త్ర విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు కేక్కట్చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆచార్య సి.ఆర్ రావు దేశానికి గర్వకారణంగా నిలుస్తారన్నారు. ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ గణితం చదివారన్నారు. స్టాటస్టిక్స్ విభాగంలో ప్రపంచ వ్యాప్తగా ఆయన ఖ్యాతి గాంచారన్నారు. 100వ పుట్టినరోజు జరుపుకుంటున్న ఆచార్య సి.ఆర్ రావుతో ఏయూకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఏయూ నుంచి గౌరవ డాక్టరేట్ను, 2001లో భారత ప్రభుత్వం నుంచి పద్మవిభూషన్ పురస్కారాన్ని, 2002 యుఎస్ నేసనల్ సైన్స్ మెడల్ను అందుకున్నారన్నారు. ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్ర బాబు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖాత్య సాంఖ్యాంక శాస్త్ర నిపుణుడు, పద్మవిభూషన్ సి.ఆర్ రావు తమ విభాగం పూర్వవిద్యార్థి కావడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. నేటికీ ఆయన ఎంతో ఉత్సాహంగా పరిశోధనలు నిర్వహిస్తూ శాస్త్ర విజ్ఞాన వికాసానికి పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగాధిపతి ఆచార్య నానాజి రావు, సాంఖ్యాక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.ముని స్వామి, అప్లయిడ్మేథమేటిక్స్ విభాగాధిపతి ఆచార్య పి.విజయలక్ష్మి, ఇంజనీరింగ్ మేథమేటిక్స్ విభాగాధిపతి ఆచార్య సి.హెచ్ ఎస్ సుందర్ రాజ్, ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

లంకెలపాలెం : పెదముషిడివాడ సబ్ స్టేషన్ పరిధిలో 33 కె వి విద్యుత్ లైన్ లోని ట్రీ కటింగ్, 11 కెవి కండిషనర్ రీప్లేస్మెంట్ కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని లంకెలపాలెం ఆర్ఇసిఎస్ సెక్షన్ ఏఈ జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లంకెలపాలెం, మంత్రి పాలెం, కన్నూరు, పెదముషిడివాడ, ఇ మర్రిపాలెం, గొన్నవాని పాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ నిలిపి వేయబడును.

కావున ఆయా ప్రాంతాల లోని ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

# హిందూ దేవాలయాల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కి వ్యతిరేకంగా బీజేపీ నిరసన



సింహాచలం: రాష్ట్రంలోహిందూ దేవాలయాలపై వరుస దాడుల నేపథ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కి నిరసనగా భీమిలి నియోజకవర్గం 98 వ వార్డు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవాలయాలపై వరుస దాడులు జరుగుతున్న వాటిని అరికట్టడంలో దోషలను పట్టుకొని శిక్షించడం లో నిర్లక్ష వైఖరీ ప్రదర్శిస్తుందని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని లేకపోతే హిందువుల ఆగ్రహం చవిచూడవలసి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జోనల్ ఇంచార్జ్ పేరి శ్రావణ్ కుమార్ గారు98 వార్డ్ కన్వీనర్ వారమొదలు పురుషోత్తం రావు గారు98 వార్డ్ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు చొప్ప వెంకట రావు గారు 98 వార్డు భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి శరత్ చంద్ర సాయి గారు భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నగరాల కార్పొరేషన్ ఛైర్మన్గా పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు



మధురవాడ : తాడేపల్లి రాష్ట్ర వై.ఎస్.ఆర్సీపి పార్టీ కార్యాలయంలో నగరాల కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించాలంటూ విశాఖపట్నం మధురవాడకు చెందిన పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు తదితరులు పలువురు ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రం అందజేశారు, తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదా రులు సజ్జల రామకృష్ణారెడ్డి, బిసి సంఘం అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణను మర్యాద పూర్వకంగా కలిసి ఎంతో కాలంగా వెనకపడ్డ నగరాల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నగర కులస్తులు ఎక్కువగా ఉన్నారని తమ కుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ నగరాల కార్పొరేషన్ చైర్మన్ గా పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడుకి అవకాశాన్ని కల్పించాలని కోరారు ప్రభుత్వ పెద్దలను కలిసిన వారిలో పోతిన శ్రీనివాసరావు, పోతిన హనుమంతరావు, పిళ్లా సూరిబాబు, పిళ్లా రాంబాబు, పి.వి.జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### రైతుకు కవచం

అన్నం బహుకుర్వీత.. అన్నాన్ని పుష్కలంగా పండించాలి. ప్రజలతో పంచుకోవాలి. అంటుంది భారతీయ ధర్మం. రైతును గౌరవిస్తే, నేలమ్మ కూడా మురిసిపోతుంది. ముక్కారు పంటలతో జాతికి ముప్పూటలా విందు భోజనం పెడుతుంది. కానీ రైతు దండిగా పంటలు పండించాలంటే అతని చేతిలో భూమి ఉండాలి. ఆ భూమిలో అతను పని చేసుకునే పరిస్థితి ఉండాలి. అలాంటి పరిస్థితి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం కట్టింది. రెవెన్యూ వ్యవస్థలో నవశకానికి నాంది పలికింది. శతాబ్దాల నాటి కాలం చెల్లిన భూ చట్టాలకు చరమగీతం పాడి, రైతుకు రక్షణగా నిలిచే విధంగా సరికొత్త రెవెన్యూ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్నది. మూడేండ్ల తీవ్ర మథనం, అధ్యయనం తర్వాత ఈ నూతన చట్టం రూపుదిద్దుకు న్నది. 76 రకాల సమస్యలతో కునారిల్లుతున్న రెవెన్యూ వ్యవస్థకు ఇది కాయకల్ప చికిత్స చేయనున్నది. ఇకపై ప్రతి అంగుళం భూమికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారం 'ధరణి పోర్టల్'లో అందుబాటులోకి వస్తుంది. అవినీతికి తావులేకుండా భూ యాజమాన్య బదలాయింపులు, హక్కులు కల్పించే సత్వర మ్యుటేషన్ విధానం కొత్త రెవెన్యూ చట్టం విశిష్టత.

'దదాశ్వాన్నం దదాశ్వన్నం దదాశ్వాన్నం యుద్ధిష్ఠిర' ఆకలి తీర్చు, ఆకలి తీర్చు, ఆకలి తీర్చు! అని ధర్మరాజుకు హితవు చెబుతాడు శ్రీకృష్ణుడు. అన్నదాత, ప్రాణదాత వేరువేరు కాదని స్పష్టం చేస్తాడు. పిడికెడు అన్నం పెట్టడమే పుణ్యమైతే, గుప్పెడు ధాన్యం పండించడం మహా పుణ్యమే. అయితే రైతు భూమిని యాజమాన్య నిర్వహణ చేసే రెవెన్యూ వ్యవస్థ బ్రిటిష్, నిజాం కాలం నాటి చట్టాలతో అడుగడుగునా లోప భూయిష్టంగా మారింది. అవినీతి, లంచగొండితనంతో నిండిపోయిన రెవెన్యూ లీలలు చెప్పనలవి కానివి. వారసత్వ హక్కుదారుగా రైతు సాగు చేసుకుంటున్న భూమికీ, పట్టాదారు పుస్తకంలో ఉన్నదానికీ ఎక్కడా పొంతన ఉండదు. సరిహద్దు రాళ్లు సరిగా లేకున్నా, పట్టాదారు పేరులో మార్పుచేర్పులు చేయాలన్నా కాళ్లరిగేలా తిరగాల్సిందే. 40 రకాల రికార్డులున్నా భూమి నాదేనని చెప్పటానికి అవేవీ పనికిరాని దుస్థితి. అందుకే అంతులేని భూ వివాదాలు. ఆరుగాలం కష్టపడుతూ భూమినే నమ్ముకొని బతికే రైతు ఆఫీసుల చుట్టూ తిరుగలేక ఆత్మహత్యాయత్నం చేసిన ఉదంతాలు రెవె న్యూ వ్యవస్థ వైఫల్యాన్ని చాటిచెబుతున్నాయి.

రెవెన్యూ వ్యవస్థ చరిత్ర సుదీర్ఘమైనది. నిజాం ప్రభు త్వ కాలంలో 1853లో మొదటిసారి భూ సర్వే చేశారు. ఇప్పటికీ అదే ప్రామాణికం. 1917లో ఫస్లీ-1317 చట్టం అమల్లోకి వచ్చిం ది. దీన్నే తెలంగాణ ల్యాండ్ రెవెన్యూ చట్టంగా పిలుస్తున్నారు. నిజానికి ముప్పై ఏండ్లకోసారి భూ సర్వే జరుగాలి. అలా చేయకపోవటం భూ వివాదాలన్నింటికీ కారణంగా చెప్పుకోవచ్చు. ఉమ్మడి రాష్ట్రం లో ఆంధ్రా పాలకులు తమ ప్రయోజనాలకు అనుగుణంగా 140కి పైగా చట్టాలు తీసుకువచ్చారు. ఈ చట్టాల చిక్కుముడుల్లో తెలంగా ణ రైతులు విలవిలలాడుతూ ఉన్నారు. ఈ కష్టాల నుంచి విముక్తి కలిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త రెవెన్యూ చట్టం చారిత్రాత్మకం.



వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన వారికి, వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్) కింద 17 మందికి రూ.7.50 లక్షలు విలువ చేసే చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



జీవీఎంసీ జోన్-4 కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సింహాచలం ఇటీవల గ్రేడ్-1 కమిషనర్ గా పదోన్నతి పొందిన శుభసందర్భంగా వారికి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైకాపా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు




వైయస్ఆర్ సంపూర్ణ పోషణ మహోత్సవాల్లో భాగంగా రామ టాకీస్ ప్రాంతంలో ఉన్న వినాయక నగర్ లో గల అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేస్తున్న గ్రేటర్ విశాఖ 24వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి సాడి పద్మా ండ్డి, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఉమా జానకి, అంగన్వాడీ వర్కర్ సుజాత, ఆయా సత్యవతి మరియు స్థానికులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### కష్ట నష్టాలు

కష్ట నష్టాలెదురైనప్పుడు  
నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడడం  
వైరాగ్య ధోరణి నవలంబించడం అవివేకం  
సమస్యల సుడి గుండం నుండి  
బయట పడేందుకు ఆశావహ ధృక్పధం తో ,  
ఆత్మ విశ్వాసాన్ని కూడ గట్టుకొని  
ముందడుగు వేస్తే విజయ ప్రాప్తం తథ్యం  
ఎంతవారలకైనా కష్టాలు అనివార్యం  
కష్టాలెదురవని జీవితం ఉప్పులేని కూర వంటిది  
కష్టాలను చిరునవ్వుతో భరించే  
సహన శక్తి అలవర్చుకోవడం అత్యావశ్యకం  
జీవితమంతా కష్టాలెదురైనా  
వాటినధిగమించి విజయం సాధించిన  
హరిశ్చంద్రుడు, గౌతమ బుద్ధుడు వంటి  
మహనీయులు మనకు స్ఫూర్తిదాయకం

...రచయిత  
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : నవమి రా.11.12; మృగశిర ఉ.11.55; రా.వ.8.39ల 10.19. | శుక్రవారం 11-09-2020

**మేషం** : కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లు చికాకులను ఎదుర్కొంటారు. ప్రభుత్వ సంస్థలలోనివారు మార్పులకై చేయు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు సమస్యలు తలెత్తినా తెలివితేటలతో పరిష్కరించగలుగుతారు. మీ సంతానం, పెద్దల ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఐరన్, సిమెంట్, కలప, వ్యాపారస్తులకు అనుకూలం. **వృషభం** : ఏజెంట్లకు, బ్రోకర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. గత స్మృతులు జ్ఞప్తికి వస్తాయి. బ్యాంకింగ్ అధికారులతో సంభాషించేటప్పుడు జాగ్రత్త వహించండి. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టగలరు. **మిథునం** : కోర్టు వ్యవహారాలలో చికాకులను ఎదు ర్కొంటారు. నూతనంగా పరిచయమైన వ్యక్తులపట్ల మెలకువ అవసరం. దంపతుల మధ్య కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. వృత్తి, ఉద్యోగాలందు ఉన్నవారికి ఆదాయం బాగుంటుంది. మీ ప్రియతముల పట్ల, ముఖ్యులపట్ల శ్రద్ధ పెరుగుతుంది. **కర్కాటకం** : రాజకీయాలలోని వారు ఆచి తూచి వ్యవహరించాల్సి ఉంటుంది. వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు సంభవం. కష్ట సమయంలో బంధువులు అండగా నిలుస్తారు. ప్రముఖులతో చర్చలు జరపుతారు. స్త్రీలు అపరిచిత వ్యక్తులపట్ల మెలకువ అవసరం. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం** : ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవుతాయి. రావలసిన ధనం కొంత ముందు వెనుకలుగానైనా అందుతుంది. వాహనం ఇతరులకు ఇచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. సంఘంలో మీ కీర్తి, ప్రతిష్టలు ఇనుమడిస్తాయని చెప్పవచ్చు. వైద్యులకు మెలకువ అవసరం. బంధుమిత్రుల రాకపోకలు పెరుగుతాయి. **కన్య** : కాంట్రాక్టర్లకు సదవకాశాలు లభించినా ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనక తప్పదు. మీ సంతానం మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టండి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. నిరుద్యోగులు సదవకాశాలను జారవిడచుకుంటారు. **తుల** : స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తలెత్తినగానీ నెమ్మదిగా సమసిపోతాయి. హామీలు ఉండుట మంచిది కాదని గమనించండి. స్పెక్యులేషన్ చేయువారికి నూతన ఆలో చనలు స్ఫురిస్తాయి. ఆడిటర్లకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. హోటల్, తినుబండారాల వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారంలో మెలకువ వహించండి. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృపి ్తకరంగా సాగుతాయి. తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కోక తప్పదు. **ధనుస్సు** :రాజకీయాలలోని వారికి స్నేహ బృందాలు అధికమవుతాయి. సోదరీ, సోదరుల మధ్య చిన్న అభిప్రాయ బేధాలు తలెత్తవచ్చు. రుణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రముఖులతో సంప్రదింపులు జరపుతారు. మధ్యవర్తిత్వంవల్ల ఇబ్బంది పడతారు. ఖర్చులు అధికం. **మకరం** : ప్రింటింగ్, స్టేషనరీ రంగాలపట్ల ఏకాగ్రత వహిస్తారు. కాంట్రాక్టర్లకు ఊహించని సమస్యలు తలెత్తినా పరిష్కరించుకో గలుగుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నప్పటికీ ఏకాగ్రత వహించలేరు. క్రయ, విక్రయ రంగాలలోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. తొందరపడి వాగ్దానాలు చేసి సమస్యలను తెచ్చుకోకండి. **కుంభం** : దంపతుల మధ్య కలహాలు తలెత్తుతాయి. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా నడుస్తాయి. మీ సంతానం కోసం ధనం అధికంగా వ్యయం చేస్తారు. బంధుమిత్రులతో కలిసి ఆలయాలను సందర్శిస్తారు. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. **మీనం** :నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో మెలకువ అవసరం. క్రయ విక్రయ రంగాల లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. తలపెట్టిన పనిలో సఫలీ కృతులు కాగలరు. దూర ప్రాంతాలకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు సంతృప్తి కానవస్తుంది. పాత వ్యవహారాలు పరిష్కార మార్గంలో నడుస్తాయి.

## ఘనంగా వైస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ప్రారంభం



పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

గాజువాక : ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశ పెట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం గురువారం గాజువాక టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ సభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ప్రారంభించి,అనంతరం అక్కడ అంగన్వాడి టీచర్లు పౌష్టికాహారం ఇచ్చే పిండితో తయారు చేసిన పౌష్టికాహారాన్ని స్వయంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి రుచి చూసి , వారిని వీటి పౌష్టికాహారం విలువలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేవలం ఐదు వందల కోట్లు ఖర్చుపెడితే, వైకాపా ప్రభుత్వం 18 వందల కోట్లు ఖర్చు పెట్టిందని ,తమ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని మరీ ప్రత్యేకించి మహిళా పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలుఅందిస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా సంక్షేమ ఫలాలు, కరోనా కష్టకాలంలో కూడా జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని, గర్భిణీ స్త్రీలకు ,బాలింతలకు చక్కగా అందాల్సిన బాధ్యత ఐసిడిఎస్ పై అధికారులపై ఉందని అన్నారు. ఈ పథకంలో ఎటువంటి అవకతవకలు జరిగినా కాల్ సెంటర్కు ఫోన్ చేయొచ్చని కేవలం అవకతవకల గురించి కాకుండా, ఏవైనా సలహాలు ఇవ్వొచ్చనిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విటమిన్ లోపం వల్ల ఎక్కువ వ్యాధులు వస్తున్నాయని గ్రహించి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారని అని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతుల మీదుగా పౌష్టికాహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ ల్ కమిషనర్ శ్రీధర్, గాజువాక తహశీల్దార్ ఏం. లోకేశ్వరరావు, పెద్ద గంట్యాడ తహశీల్దార్ లక్ష్మి, సి పి డి ఓ సంతోషి కుమారి,ఏ సి డి పి ప్రభావతి, మర్రూ పూడి పరదేశి, దొడ్డి రమణ, పల్ల చిన్న తల్లి, ధర్మాల శ్రీనివాసరావు, శ్రీనివాస్ గౌడ్ ( వాసు), సౌకత్ అలీ, దొడ్డపు రెడ్డి అప్పల రాజు, ములకాలపల్లి వెంకటేష్, మంత్రి మంజుల, బొత్స వాసు , రాజ రావు, పాము రాము శాస్త్రి, గాజువాక పెద్ద గంట్యాడ మండల అంగన్వాడి సూపర్వైజర్స్ గేదల గౌరీ, పి లక్ష్మి,గౌరీ,లక్ష్మి,వేణు,కళ,సుజాత.చినమ్మలు అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి నూకలు చెల్లాయి

- ఇక నారా లోకేష్ మూటముల్లే సర్దుకోవాలి
- టిడిపి ఆఫీస్ అడ్రస్ గల్లంతు అయ్యింది
- అయిదేళ్ళపాటు చంద్రబాబు రాష్ట్రాన్ని దోచుకున్నారు
- ఇప్పుడు కరోనాకు భయపడి పక్కరాష్ట్రంకు పారిపోయాడు
- రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం వికేంద్రీకరణ అనివార్యం
- వైయస్ఆర్సిపి ఎమ్మెల్యేల అవినీతిపై ఆధారాలు ఉంటే బయటపెట్టు లోకేష్.
- వైయస్ఆర్సిపి అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే జోగి రమేష్

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి నూకలు చెల్లాయని వైయస్ఆర్సిపి అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే జోగి రమేష్ విమర్శించారు. తాడేపల్లిలోని వైయస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లోనూ టిడిపి కార్యాలయానికి తాళాలు పడ్డాయని, ఇక నారా లోకేష్ మూటాముల్లే సర్ధుకోవాలని సూచించారు.

కనీస లోకజ్ఞానం లేని వ్యక్తి లోకేష్. ఒక హత్యకేసులో బెయిల్‌పై వున్న ముద్దాయి కొల్లు రవీంద్రను పరామర్శించడానికి వచ్చిన లోకేష్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడు. నలబై మంది వైయస్ఆర్సిపి ఎమ్మెల్యేలను జైలుకు పంపుతానంటూ ప్రగల్భాలు పలికాడు. నిజంగా చిత్తశుద్ధి వుంటే వైయస్ఆర్సిపి ఎమ్మెల్యేల అవినీతిపై ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేస్తున్నా.

కరోనాకు భయపడి పక్కరాష్ట్రంకు పారిపోయిన టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ లు విజయవాడ కోవిడ్ సెంటర్ స్వర్ణా ప్యాలెస్ లో అగ్రిప్రమాదం జరిగినప్పుడు, విశాఖలో గ్యాస్ లీక్ అయినప్పుడు బాధితులను పరామర్శించేందుకు మాత్రం రాలేదు. కానీ ఒక హత్యకేసులో ముద్దాయిని పరామర్శించేందుకు మాత్రం లోకేష్ రాగలిగాడు. వచ్చిన వ్యక్తి వైయస్ఆర్సిపి ఎమ్మెల్యేలపై సిబిఐ ఎంక్వయిరీ వేయిస్తానని చెబుతున్నాడు. అయిదేళ్ళుగా మీరు చేసిన అవినీతికి గానూ ప్రజలు గత ఎన్నికల్లో మొట్టికాయలు వేసి 23 సీట్లుకు పరిమితం చేసి, గత 16 నెలలుగా మిమ్మల్ని జైలులో పెట్టారనే సంగతి మరిచిపోవద్దు.

లోకజ్ఞానం లేని లోకేష్.. వైయస్ రాజారెడ్డి గారి గురించి, రాయలసీమ సంస్కృతి గురించి విమర్శలు చేస్తున్నాడు. ఆయన గురించి లోకేష్ కు ఏం తెలుసు? రాజారెడ్డి గొప్ప వ్యక్తి, సేవాతత్పరుడు, రాయలసీమలో పేదల పక్షాన పోరాడిన వ్యక్తి. పేదల పాలిట పెన్నిధిగా నిలిచాడని అక్కడి ప్రజలు గొప్పగా చెప్పుకుంటారు. ఆయన రాజకీయం చేసేటప్పుడు మీ తండ్రి చంద్రబాబు కూడా పాలు తాగుతూ వుండేవాడు. మీ తండ్రికే తెలియదు, ఇక నీకేం తెలుస్తుంది ఆయన గొప్పతనం గురించి లోకేష్... రాయలసీమకు చెందిన వాళ్ళం అని చెప్పుకునే లోకేష్ ఆ సంస్కృతిని కూడా కించపరిచేలా మాట్లాడుతున్నాడు. లోకేష్ మాటలు కోటలు దాడటం తప్ప, ఆయన కాలు గడప దాటదు. కరోనా విపత్తు వచ్చినప్పుడు రాష్ట్రం నుంచి పారిపోతారా? ఇదేనా ప్రజల పట్ల మీకు ఉండే నిబద్ధత. పారిపోయేవాళ్ళు నాయకులవుతారా...? డెబ్బై ఏళ్ళు పైబడిన చంద్రబాబు హైదరాబాద్‌కు పారిపోయాడు. లోకేష్ యువకుడు, ఈ ఆరునెలల కరోనా కష్టకాలంలో ఎపి ప్రజలు ఏ విధంగా వున్నారు.. అని కనీసం పరామర్శించలేదు. కరోనా ఇబ్బందులు వున్నా సరే.. మా ప్రాణాలకు హాని ఉందని తెలిసినా సరే.. 151 మంది వైయస్ఆర్సిపి ఎమ్మెల్యేలం ప్రజలతో వున్నాం. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటున్నాం. కరోనాని ధైర్యంగా ఎదుర్కోవాలని, కరోనాతో కొంతకాలం జీవించక తప్పదని సీఎం శ్రీ వైయస్ జగన్ అందరికంటే ముందే పిలుపునిచ్చారు. అన్ని జాగ్రత్తలు పాటిద్దామనిచెప్పారు. అన్నింటిలాగే కరోనా కూడా ఒక వ్యాధి అని చెప్పారు. ఆ తర్వాత అదే మాట అమెరికా అధ్యక్షుడు, దేశ ప్రధాని కూడా చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయాలకు తాళం వేశారు. తెలుగుదేశం పార్టీ ఆఫీస్ గల్లంతు అయ్యింది. ఈ విషయం మేం చెప్పటం లేదు. మీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడే చెబుతున్నాడు. రాష్ట్రంలో అసలు టిడిపి పార్టీ వుందా? ఇలా అయితే ఇక పరిస్థితి గోల్‌మాల్ అని మీ పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. దానిని గమనించకుండా ఆరునెలల తరువాత రాష్ట్రంలోకి వచ్చిన లోకేష్ వైయస్ఆర్సిపి ఎమ్మెల్యేలను జైలుకు పంపుతానంటూ ప్రగల్భాలు పలుకుతున్నాడు.

సీఎం వైయస్ జగన్ పదిహేను నెలల కాలంలోనే రూ.65 వేల కోట్లు నేరుగా 4.12 కోట్ల లబ్ధిదారులకు సంక్షేమ ఫలాల ద్వారా ప్రజలకు అందించారు. ఎవరితోనూ సంబంధం లేకుండా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నగదు జమ అవుతున్నాయి. ఇటువంటి మంచి వ్యవస్థ ఏ రాష్ట్రంలో అయినా వుందా? కరోనా సమయంలో ప్రజలను ఆదుకుంటూ రైతుభరోసా, అమ్మ ఒడి, చేయూత, వాహనమిత్ర తదితర పథకాలతో ముందుకు సాగుతున్నారు.




పోషణ మాసోత్సవాలలో భాగంగా అర్బన్-2 సిడిపీఓ, కెఎల్ఆర్కె.కుమారి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బరువు తక్కువ పిల్లల గృహాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూ ఆర్.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఛైర్ పర్సన్ అరుణ్కుమార్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు సునీల్కుమార్కు శానిటైజర్లు అందజేత





విశాఖపట్నం : కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న నేపథ్యంలో ప్రపంచమంతా ప్రతీ ఒక్కరూ ఇళ్లలోనే ఉండి విధులు నిర్వహించడం, బయటకు వచ్చినా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో డాక్టర్లు, పోలీసులు, పారిశుద్ధ కార్మికులతో పాటు పత్రికా విలేఖరులు కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులను నిర్వర్తిస్తూ మనకు ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తున్నారు. ప్రారంభ దశనుండి ఎందరో వ్యక్తులు, సంస్థలు తమ తమ పరిధుల మేరకు వీరికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. వీటిలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ముందంజలో ఉంది. మన జిల్లాలో ఎన్నో క్లబ్బులు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసాయి. విశాఖపట్నం ఎం.వి.పి. లయన్స్ క్లబ్ కూడా క్లిష్ట సమయంలో అన్నార్తులకు ఆకలి తీర్చడం, డాక్టర్లకు మాస్కులు, శానిటైజర్లు పంచడం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ప్రొటీన్ పౌడర్ పంచడం, కరోనా వల్ల ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం మొదలైన కార్య క్రమాలెన్నో చేసింది. ఈ క్రమంలోనే ఇప్పుడు విశాఖ పత్రికా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ వారికి, విశాఖపట్నం ఎం.వి.పి. సభ్యులు, జిల్లా 316ఎ జోన్ ఛైర్ పర్సన్ లయన్ అరుణ్ కుమార్ ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు జి.జెడ్. సునీల్ కుమార్ కి శానిటైజర్లు అందించడం జరిగింది.

### కాఫీ రైతుల టాస్క్ బకాయిలు

# వెంటనే విడుదల చెల్లించాలి


### సీపీఎం డిమాండ్



అరకులోయ : అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలంలో 18 పంచాయతీ పరిధిలోని 2,500 మంది కాఫీ రైతులున్నప్పటికీ కాఫీ రైతులకు అందల్సిన కాఫీ విడింగ్, కప్లింగ్, పిట్ ట్రెసింగ్,గ్యాప్ పీలింగ్, ప్లాంటింగ్, బుష్ క్లీరింగ్ తదితర టాస్క్ బకాయిలు 2017 నుండి 2020 వరకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడమైనది. ఉపాధి హామీ పథకంలో ఐటీడీఏ కాఫీ ప్రాజెక్టు విలీనం చెయ్యడం వలన కాఫీ రైతులకు మూడు ఏళ్లకు అందే టాస్క్ డబ్బులు రద్దు చేశారని దీనివలన రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది.ఐటీడీఏ కాఫీ ప్రాజెక్టు ఉపాధిహామీ పథకంలో విలినాన్ని రద్దుపరిచి గిరిజన కాఫీ రైతులకు అభివృద్ధి చెయ్యాలని సీపీఎం రాష్ట్రకమిటి సభ్యుడు కిల్లో సురేంద్ర డిమాండ్ చేయడం జరిగింది.

కొర్రాయి పంచాయతీ పెద్ద అంజోడ గ్రామంలో జరిగిన సమావేశంలో సీపీఎం మండల నాయకులు పి.సత్యనారాయణ. కొర్రయి పంచా యితీ గిరిజన సంఘం నాయకులు వి.రాంమూర్తి, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 12 పంచాయతీల పరిధిలో విద్యుత్ కు అంతరాయం




దేవరాపల్లి : దేవరాపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పన్నెండు పంచాయితీల పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం వాటిల్లిందని దేవరాపల్లి సబ్ స్టేషన్ ఏఈ కే శంకరరావు గురువారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం డిఈఈ జి. సురేష్ బాబు ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ మెయింటినెన్ పనిలో భాగంగా విద్యుత్ కు అంతరాయం వాటిల్లుతుందని ఇందుకు సబ్స్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు ఈ విద్యుత్ అంతరాయం కు సహకరించాలని ట్రాన్స్ కో ఏఈ కోరారు.

## వరాహ నదిలో పడిపోయిన బస్సు, తృటిలో తప్పిన పెను ప్రమాదం

ఎస్.రాయవరం : విశాఖ జిల్లా ఎస్ రాయవరం మండలం పెనుగొల్లు జంక్షన్ వద్ద 16 వ జాతీయ రహదారిపై వరాహ నదిలో పడి పోయిన ప్రయివేట్ బస్సు . తమిళనాడుకి చెందిన ఈ బస్సు చెన్నై నుండి విశాఖ వెళుతుండగా ప్రమాదవ శాత్తు 30 అడుగుల ఎత్తు నుండి నదిలో పడి పోయింది. బస్సులో కేవలం 3 గురు మాత్రమే ఉన్నారు. స్థానికులు పోలీసులు రెండు గంటలపాటు శ్రమించి సహాయక చర్యలు చేపట్టి బస్సు లోపల ఇరుక్కున ముగ్గురిని కాపాడారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలు , ఒకరికి స్వల్ప గాయాలు. ఈ ప్రమాదానికి కారణం ఫుల్గా మధ్యం లో ఉండి అతి వేగంగా వెళ్ళడం వల్లే జరిగిందని తెలుస్తుంది. గాయపడ్డ వారిని నక్కపల్లి ఆసుపత్రికి తరలించారు.

### అవుగడ్డ'కు మరో

# అంతర్జాతీయ పురస్కారం

### - హర్షం వ్యక్తం చేసిన కళాభిమానులు



దేవరాపల్లి : అంతర్జాతీయ స్థాయిలో పద్యానికి పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆన్ లైన్ పద్యపఠన పోటీలలో మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన అవుగడ్డ అప్పల నాయుడు మాస్టర్ మరోసారి ప్రతిభను కనబరిచారు. శ్రీ వాగ్దేవి కళా పీఠం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని గత నెల 29, 30 తేదీల్లో జాతీయ స్థాయిలో పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అప్పలనాయుడు మాస్టర్ కు ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా దేవరాపల్లి మండలం, మారేపల్లి గ్రామానికి అప్పలనాయుడు కు జాతీయ స్థాయిలో మూడో స్థానం దక్కింది. ఈ కార్యక్రమంలో 39 దేశాల నుంచి 14 వేల మంది పాల్గొన్నారు. గత ఐదేళ్లుగా వాట్సాప్, యూట్యూబ్ ఛానల్ ద్వారా నిత్యం పద్యాన్ని ప్రపంచానికి అందించిన కృషి ఫలితంగా ఆయనకు ఈ పురస్కారం అందడం పట్ల కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

### హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం

## కనీస రక్షణ కల్పించని రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన




విశాఖపట్నం : వరుసగా హిందూ దేవా లయల పై దాడుల నేపథ్యంలో, హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం కనీస రక్షణ కల్పించని ఈ రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ ప్రతి హిందువు తమ.. తమ.. ఇళ్లల్లోనే ధర్నా నిర్వహించాలని బీజేపీ, జనసేన నిర్ణయించిన మేరకు అందరు ఎవరు ఇళ్లల్లో వాళ్ళు నిరసన కార్యక్రమం చేయడం అయినది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అనేక దేవాలయాల పై దాడులు జరుగుతున్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అలాగే గత టీడీపీ ప్రభుత్వం కూడా విజయవాడ లో అనేక దేవాలయ లు ధ్వంసం చేసి, రోడ్లే ముఖ్యమని, దేవాలయ కాదు అని చెప్పి ఈ రోజు టీడీపీ రోడ్ల పాలయింది. అందరు కలిసి హిందువుల మనోభావాలు ను దెబ్బతీసి, అటు టీడీపీ ఇటు వైస్సార్సీపీ క్రిష్టియన్స్కి, ముస్లిమ్స్ కి సంతృప్తి పరచి ఓట్ల రాజకీయం చేస్తున్నారు అని హిందువులు అందరికి అర్ధం అవుతుంది. ఈ మధ్య అంతర్వేది రథం ధ్వంసం చేసిన వాళ్ళను వెంటనే అరెస్ట్ చేసి, అన్ని దేవాలయ ల విషయ మై జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది.

# దేవరాపల్లిలో భారీ వర్షం



దేవరాపల్లి : మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత 10 రోజులుగా ఎండలు తీవ్రంగా కాసాయి. దీనితో మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. అంతే కాకుండా ఖరీఫ్ సాగు రైతులు వర్షం కోసం ఎదురు చూసి తీవ్ర నిరాశకు గురయ్యారు. గత 10 రోజుల తరువాత భారీ వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మండలం లో 20 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా రైవాడ జలాశయం నీటిమట్టం 111.31 మీటర్లకు చేరింది.

### రోడ్డు ప్రమాదంలో

# అన్నదమ్ముల మృతి



విశాఖపట్నం : నాతవరం-తాండవ జంక్షన్ రహదారిలో అగ్రహారం సమీపంలో ఓ కారు చెట్టును ఢీకొంది. గురువారం ఉదయం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారు ప్రయాణిస్తున్న కారు చెట్టును ఢీ-కొట్టడంతో ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు.

## కార్మికులను ఆదుకోవాలని వినతి

బలిజిపేట: కరోనా వైరస్ ప్రభావం వల్ల ఆర్థికంగా చితికిపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రిక్షా కార్మికులు గురువారం బలిజిపేటలో ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి తక్షణ ఆర్థిక సాయం కింద ప్రతి కార్మికుడికి రూ.10వేలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ మండల నాయకుడు వై.మన్మథరావు ఆధ్వర్యంలో వీరంతా బలిజిపేట నుంచి వెంగాపురం సంతతోట వరకు ర్యాలీగా వెళ్లారు. వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంతతోట వద్ద ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు అందజేశారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



అనంతగిరి కాశీ పట్నం గ్రామంలో కరోనా పాజిటివ్ వచ్చిన కారణంగా గ్రామంలో బ్లీచింగ్ చల్లిస్తున్న గ్రామ కార్యదర్శి వై.రామస్వామి

### వృద్ధులకు నెలరోజులు సరిపడే

# బీపీ, షుగర్ మందులు పంపిణీ..



విశాఖపట్నం : కరోనా సమయంలోనూ.. వృద్ధుల కోసం విశేష సేవలు అందిస్తున్న స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వైద్యులు కరోనా సమయంలోనూ వృద్ధులు ఆరోగ్యం కోసం ఏజ్ కేర్ ఫౌండేషన్ వైద్యులు విశేష సేవలు అందిస్తున్నారు. బీపీ, షుగరు, ఇతర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు.. నెల రోజులకు సరిపడే మందులు అందజేశారు. విశాఖ వన్టౌన్ ప్రాంతంలో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.

కరోనా నిబంధనలు పాటిస్తూ.. జాగ్రత్తలు తీసుకుంటూ వృద్ధులకు మందులు అందజేశారు.

# వెదురువాడలో వైఎస్ఆర్ పొలంబడి



అచ్యుతాపురం : వెదురువాడ గ్రామంలో వ్యవసాయశాఖ ఆద్వర్యంలో వైఎస్ ఆర్ పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయశాఖాధికారి పి.రంగాచారి మాట్లాడుతూ పురుగు మందులు, ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతులలో పంట పండించడం ద్వారా ఆదాయాన్ని పెంచు కోవచ్చన్నారు. వరిలో కొనలు తుంచి నాటుట వలన ఆకుముడత, కాండం తొలిచే పురుగులను ఆరికట్టవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవ సాయ విస్తరణాధికారి కె బి సూర్యనారాయణ, ఎమ్.ఎన్.మూర్తి, గ్రామ వ్యవసాయ సహాయ కులు జాస్మిన్, అఖిల్, రాజకుమార్, రైతులు పాల్గొన్నారు.

### జనసేన అధ్యక్షుడు పవన్కళ్యాణ్ పిలుపు మేరకు

## ధర్మ పరిరక్షణ దీక్ష









భీమునిపట్నం : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జీవీఎంసి ఒకటవ వార్డు జనసేన కార్పోరేట్ అభ్యర్థి పరిమి భువనేశ్వరి నివాసంలో గురువారం నల్ల రిబ్బన్లు ధరించి ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ధర్మ పరిరక్షణ దీక్ష ను చేపట్టారు. అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథం దగ్ధం ఘటన నేపథ్యంలో జనసేన బిజెపి సంయుక్తంగా ధర్మ పరిరక్షణ దీక్షను నిర్వహించారు. ఈ దీక్షలో జనసైనికులు పాల్గొన్నారు.

# అరుకు నియోజకవర్గం సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం

## -ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



అరకులోయ : విశాఖపట్నంలో గురువారం జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ తో గిరిజన సమస్యలపై ప్రత్యేకంగా సమావేశం అయిన అరకు శాసన సభ్యులు చెట్టి.ఫాల్గుణ ప్రధానంగా అరకులోయ గిరిజన ప్రాంతంలో నేటికి పలు మారుమూల ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం లేక రవాణా కష్టాలతో తీవ్ర ఇక్కట్లకు గురి అవుతున్నారని అనారోగ్యం పాలయితే ఆసుపత్రికి తీసుకు రావడానికి నేటికీ డోలి మోతల పరిస్థితేనని సకాలంలో ఆసుపత్రికి చేరుకోలేక గర్భిణులు,వృద్ధులు,వ్యాధి గ్రస్థులు ప్రాణాలు విడిచేస్తున్న దయనీయ పరిస్థితి కలెక్టర్ కి ఎమ్మెల్యే పూసగుచ్చినట్లు వివరించారు.ఈ సమస్యను గిరిజన ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యగా గుర్తించి ఒక నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి రోడ్డు లేని గ్రామాలకు తక్షణమే రోడ్లు నిర్మించాలని విన్నవించారు.ఈ మధ్య కాలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వంతెనలు, కల్వర్టులు కూలిపోయి రహదారి,రవాణా కష్టాలు అధికమయిందని వాటిని పునరుద్ధరించేలా నిధులు మంజూరు చెయ్యాలని ఎమ్మెల్యే చెట్టి.ఫాల్గుణ కోరారు. గిరిజన ప్రాంత వాసులకు త్రాగునీటి సమస్య ఎప్పటినుంచో వేదిస్తుందని దీనిని సామాజిక,ఆరోగ్య అత్యవసర సమస్యగా గుర్తించి అరకులోయ మన్య ప్రాంతానికి నీటి సమస్య తీర్చేలా చొరవ చూపాలని కలెక్టర్ అభ్యర్థించారు. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ ఇప్పుడు మన్య ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తుందని కోవిడ్-19 ను, ఎదుర్కోవడానికి మండలానికి ఒక కోవిడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి అందులో గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు ఏ ఏన్.ఎం,జి.ఎన్.ఎం,హెల్త్ అసిస్టెంట్ లుగా నియమించాలని,టెస్టింగ్ కిట్లు అధిక మొత్తంలో సరఫరా చేసి కోవిడ్ నిర్ధారణ పరీక్షలు అధికంగా చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో సచివాలయ సిబ్బంది అంతర్జాల సేవలు నిరాటంకంగా చేయటానికి వీలైనన్ని సెల్ టవర్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు.పేర్కొన్న ప్రతి సమస్యను ప్రత్యేక దృష్టిని సారించి పరిష్కరించాలని కలెక్టర్ ఎమ్మెల్యే కోరడం జరిగింది.గిరిజన సమస్యలను సావధానంగా ఆలకించిన కలెక్టర్ వినయ్ చంద్ అతిత్వరలో పై సమస్యలను పరిష్కరిస్తానని శాసన సభ్యుల్ని హామీ ఇచ్చారు.

# ఆతిథ్య రంగంలో నైపుణ్యాభివృద్ధి కోసం రాష్ట్రానికి సహాయపడాల్సిందిగా

## ఐటీడీసీని అభ్యర్థించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య, ఐటీ, నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి మరియు ఐటీడీసీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జీ.కమల వర్ధన్ రావు నడుమ న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆతిథ్య మరియు పర్యాటక రంగంలో నైపుణ్య పర్యావరణ వ్యవస్థను నిర్మించాలన్న తమ ప్రణాళికలను సాకారం చేయడంలో ఐటీడీసీ యొక్క మద్దతు మరియు చురుకైన సహాయాన్ని రాష్ట్రం కోరింది. ఫ్రంట్‌లైన్ వర్కర్లకు సమగ్రమైన శిక్షణను అందించేందుకు మరియు టూరిజం, ట్రావెల్ కరిక్యులమ్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసే దిశగా ఐటీడీసీతో ఓ అవగాహన ఒప్పందం చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిం చింది. అర్హత కలిగిన ఆతిథ్యరంగ నిపుణులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ రంగాలలో కొన్ని వ్యవస్థాపక నమూనాలను అమలు చేసే దిశగా చేతులు కలిపేందుకు ఐటీడీసీ ప్రతిపాదనలు ఉంచింది.

# ప్రతి కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారు

పూర్ణ మార్కెట్: మహిళ ఆర్థిక స్వావలంబనకు వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, 35వ, వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి, అలుపనకనకరెడ్డి అన్నారు, 208 గ్రామ సచివాలయంలో సీ ఓ, ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలోజరిగిన ఆర్ పీ లసమావేశంలో కనక రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఈనెల 11న ప్రారంభించనున్న వైయస్ ఆసరా కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ఇక్కడ డ్వాక్రా మహిళలుచూసేలా ఏర్పాటు చేయాలని సూచించారు, ఈ పథకంతో పోతుల మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ ఆర్‌పి లు, వార్డు గ్రామ సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ / వార్డు సచివాలయాల కార్యదర్శుల ఎంపిక కొరకు సజావుగా పరీక్షలను నిర్వహించండి

## జివియంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : ఈ నెల తేది 20.09.2020 నుండి గ్రామ / వార్డు సచివాలయాల కార్యదర్శుల ఎంపిక కొరకు సజావుగా పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా. జి. సృజన ఆదేశించారు. జి.వి.ఎం.సి. సమావేశ మందిరంలో గురువారం జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ వి. సోమన్నారాయణ, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. తో నాగార్జునతో కలసి కమిషనర్ పరీక్షల నిర్వహణపై క్లస్టర్ ఆఫీసర్సుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్, క్లస్టర్ ఆఫీసర్సుతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల పరిసరాలలో అపరిశుభ్ర వాతావరణం వుంటే శుభ్రపరచాలని, పరీక్ష నిర్వహించే సమయాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతో పాటు పరీక్ష ముందు, తరువాత కూడా సోడియం హైపో క్లోరైట్ ను పిచికారీ చేయించాలని ఆదేశించారు. అభ్యర్థులకు త్రాగునీరు, మరుగు దొడ్ల సౌకర్యాలు కల్పించడంతో పాటు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల చిరునామా తెలియజేసే విధంగా ఎక్కడికక్కడ సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు కేటాయించిన గది, కూర్చునే బెంచి వివరాలను తెలియజేసేలా 3 చోట్లు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. కోవిడ్-19 ఉధృత దృష్ట్యా పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులకు థెర్మల్ స్క్రీనింగ్ చేయాలని, మాస్కులు మరియు చేతులకు శానిటైజర్ చేయాలని ఆయా పనులు నిర్వాహణకు ఏ.ఎన్.ఎం. లను ఉపయోగించాలన్నారు.

అనుమానితులుంటే వారికి ప్రత్యేక గది కేటాయించి సి.సి. కెమెరాల పర్యవేక్షణలో పర్య్ష పెట్టాలన్నారు. ఆయా అభ్యర్థుల వద్ద పి.పి. కిట్లు ధరించిన ఇన్విజిలేటర్లను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పరీక్ష నిర్వాహణ సిబ్బందికి తేదీ11.09.2020 నుండి 13.09.2020 (3 రోజులు) ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, ఈ నెల 19వ తేదీన పరీక్షకు సంబందించిన మెటీరియల్ ను తీసుకోవాలని క్లస్టర్ ఆఫీసర్సు ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు, జిల్లాలోని ఇతర క్లస్టర్ ఆఫీసర్సు పాల్గొన్నారు.

# దేవాలయాలపై కొంతమంది పనికట్టుకొని దాడులు చేయడం

## చాలా హేయమైన చర్య : గంటా నూకరాజు



భీమునిపట్నం : దేవాలయాలపై కొంతమంది పనికట్టుకొని దాడులు చేయడం చాలా హేయమైన చర్య అని భీమిలి నియోజక వర్గ టిడిపి కోర్ కమిటీ మెంబర్, భీమిలి డివిజన్ అధ్యక్షు డు గంటా నూకరాజు అన్నారు. పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం అన్ని మతాల సమ్మేళనమని గంటా నూకరాజు అన్నారు. మన దేశంలో ఏ దేశంలో లేనటువంటి విలువలు ఉన్నాయని హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్ అని భేదం లేకుండా సోదర భావంతో మెలిగే గొప్ప సంస్కృతి గల దేశం భారతదేశమని అన్నారు. అలాంటి దేశంలో ఒక మతాన్ని టార్గెట్ చేసి మతాల మధ్య చిచ్చు పెట్టేవిధంగా పనికట్టుకొని కొంతమంది దాడులకు పాల్పడటం చాలా అమానుష చర్య అని, ఎవరైతే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడు తున్నారో అలాంటి వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని గంటా నూక రాజు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంకి సంబంధించిన పురాతన రథాన్ని తగులబెట్టే విధానం చూస్తే హిందువుల యొక్క మనోభావాలను దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని, ఎవరైతే దీనికి కారకులో దర్యాప్తు చేసి ఎంతటి వారినైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని అప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని గంటా నూకరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, వాడమొదలు రాంబాబు, కొక్కిరి తాతారావు, పూతి శంకర్ రెడ్డి, సత్తరపు చిన్న, కె.ఎస్.ఆర్.కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి మూడవ వార్డు లో

# బీజేపీ నాయకులు నిరసన



భీమునిపట్నం : భీమిలి గంటస్తంభం దగ్గర హిందూ దేవాలయాల పై జరుగుతున్న అరాచకాలపై బీజేపీ నాయకులు గురువారం నిరసన దీక్ష చేపట్టారు.అనంతరం బిజేపి సీనియర్ నాయకులు దక్షిణామూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ ఆలయాల పై జరుగుతున్న దాడుల వెనుక అసలు దోషులెవరు ఎవరనేది తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ నాలుగవ వార్డుల కోఆర్డినేటర్ కోరాడ శంకర్రావు, నగర ఎస్‌సి మోర్చ ఉప అధ్యక్షుడు కోడూరు సంజీవ్‌రావు, నగర యువమోర్చా అధ్యక్షులు విజయ శంకర ఫణి, మూడో వార్డు అధ్యక్షులు లయన్.డాక్టర్.సత్తరవు వాయు నందనరావు, రెండో వార్డు ఉమ్మడి అభ్యర్థి గనివాడ పార్వతి, ఒకటో వార్డు కన్వీనర్ డి.లీలావతి, మరియు బీజేపీ సీనియర్ నాయకులు జీరు. సత్య నారాయణ రెడ్డి, పంపాని శ్రీధర్, జనసేన నాయకులు యన్.రాజు బి.దేవి మూడో వార్డు జనరల్ సెక్రెటరీ రాజ్ పురోహిత్ కుమార్, ముమ్మడిశెట్టి సునీల్, పి.రాజేంద్ర ప్రసాద్, పి.భరత్ కుమార్, వి.సాయినాథ్, వి.సత్యరావు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ లలో ఆకస్మిక తనిఖీలు

## - వరుస దాడులతో సిబ్బంది సతమతం



దేవరాపల్లి : మండలంలోని నాలుగు పిఏసిఎస్ లో ఇటీవలే వ్యవసాయ శాఖ అధికారులు వరుస దాడులతో పిఏసిఎస్ సిబ్బంది రికార్డులు పరిశీలన లో సతమతమవుతున్నారు. వరుస దాడుల్లో భాగంగా గురువారం డిప్యూటీ డైరెక్టర్ బి. మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారిణి వి. వి. సృజన మండలంలో ఉన్న నాలుగు పిఏసిఎస్ లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒక్కొక్క పిఏసిఎస్ కు ఎన్ని టన్నుల యూరియా వచ్చింది. ఎంతమంది రైతులకు ఇచ్చారు. వచ్చిన రైతుకు భూమి ని బట్టి ఎన్ని బ్యాగ్స్ యూరియాను అందజేశారు. అన్న వివరాలపై ఆరా తీశారు. అలాగే ఈ పాస్ మిషన్ కు వచ్చిన స్టాకు సక్రమంగా ఉన్నది లేనిది అన్న విషయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు పిఏసిఎస్ ఈఓ లు, ములకలపల్లి సొసైటీ అధ్యక్షులు రొంగలి శంకరరావు, మండల వ్యవసాయ శాఖ నిత్యం అధికారి ఎస్. కిరణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జివియంసి రెండవవార్డు లో బీజేపీ నాయకులు నిరసన



భీమునిపట్నం : అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథాన్ని కాల్చివేసిన సంఘటనకు నిరసనగా బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షు డు శ్మేడపాటి రవీంద్ర పిలుపు మేరకు...

గురువారం జీవీఎంసీ రెండవ వార్డు సీతారాముల ఆలయం వద్ద బీజేపీవార్డు అధ్యక్షు డు గుజ్జు రాము ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేప ట్టారు ఈ కార్యక్రమంలో ఉప్పాడ అప్పారావు, బీజేపీ రెండవ వార్డు అధ్యక్షులు గుజ్జు రాము, వార్డు ప్రధాన కార్యదర్శి శీరపు రామలక్ష్మి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గుజ్జు గుణాదేవి, బీజేపీ కార్యకర్తలు గుజ్జు చిన్న, తమ్మిన ఉమాదేవి, బోర నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## జాతి , కుల, మత వర్గ విభేదాలు లేకుండా

# సమ న్యాయపాలనే సీఎం జగన్ ధ్యేయం



మద్దిలపాలెం : కేజీహెచ్ లో పనిచేస్తున్న క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులు వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.

వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతి, కుల, మత వర్గ విభేదాలు లేకుండా సమన్యాయ పాలన చేస్తూ, అనతి కాలంలోనే దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు చూసే విధంగా నిలిచారని పలికారు. రాష్ట్రంలో చిన్న చిన్న విసయాలను భూతద్దంలో చూసే ప్రయత్నం విపక్షాలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు మరిన్ని మేలు చేసే కార్యక్రమంలో సీఎం చేస్తారని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఎన్.అప్పారావు, గౌరీ ప్రసాద్, శ్రీనివాస్, జయేంద్ర, అప్పలనాయుడు, వెంకట్రావు, బోస్ పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర చరిత్రలోనే గొప్పగా నిలిచిపోయే రోజు

- రాజకీయాల్లో విలువలకు, విశ్వసనీయతకు ప్రాణం పోస్తున్న జగన్
- చంద్రబాబు వల్లే రాజకీయ పార్టీలు అంటే ప్రజల్లో నమ్మకం పోయింది
- రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 90 లక్షల మంది మహిళలకు వైయస్ఆర్ ఆసరాతో మేలు
- నాలుగేళ్లలో ఈ పథకం ద్వారా రూ.27,128 కోట్లు చెల్లిస్తున్నాం.
- పాదయాత్రలో ఇచ్చిన మాటను వైయస్ జగన్ నిలబెట్టుకుంటున్నారు
- మేనిఫేస్టోను భగవద్గీతలా పవిత్రంగా భావించి ప్రతి హామీని అమలు చేస్తున్నారు

మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి : నేడు (సెప్టెంబర్ 11) ఈ రాష్ట్ర చరిత్రలోనే మహిళలకు మరపురాని రోజు. రాష్ట్ర చరిత్రలో గొప్పగా నిలిచిపోయే రోజు. రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ ఆసరా కార్యక్రమం ద్వారా సుమారు 90 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలకు తొలి విడతగా రూ.6,792 కోట్లు చెల్లింపు జరుగుతోంది. ముఖ్యమంత్రి వైయస్ జగన్ తన క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కిన వెంటనే అక్కచెల్లెమ్మల బ్యాంక్ ఖాతాలకు ఈ మొత్తాలు జమ అవుతాయని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. గురువారం తాడేపల్లి పార్టీ కార్యాలయం నుండి బొత్స మీడియాతో మాట్లాడుతూ

పాదయాత్ర సందర్భంగా వైయస్ జగన్ డ్వాక్రా అక్కచెల్లెమ్మల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అధికారంలోకి వస్తే వారికి అండగా వుంటానని హామీ ఇచ్చారు. ఆ మేరకు 11.4.2019 వరకు డ్వాక్రా సంఘాలు బ్యాంక్‌లకు చెల్లించాల్సిన రుణాలను ప్రభుత్వం తరుపున చెల్లించేందుకు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా నాలుగేళ్ళలో మొత్తం రూ.27,128 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయబోతోంది.

వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాలకు జమ అయ్యే సొమ్మును వారు సద్వినియోగం చేసుకోవాలని, వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా ఆ సొమ్ము ఉపయోగపడాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ భావిస్తున్నారు. అందుకే డ్వాక్రా సంఘాల ఆర్థిక స్వావలంబనకు, వ్యాపారాలతో తమ ఆర్థిక శక్తిని పెంచుకునేందుకు రిలయన్స్, ఐటిసి, ఆమూల్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేయించారు.

రాజకీయాల్లో విలువలను నిలబెట్టుకోవాలంటే, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. వైయస్ఆర్‌సిపి ఎన్నికల మేనిఫేస్టోని ఒక పవిత్ర గ్రంథంలా భావిస్తే, దానిలో ఇచ్చిన ప్రతి వాగ్ధానాన్ని సీఎం వైయస్ జగన్ అమలు చేస్తున్నారు. దేశ చరిత్రలోనే ఇంత కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్న సీఎంగా ఆయన తిరిగి రాజకీయాల్లో విలువలకు, విశ్వసనీతయకు ప్రాణం పోస్తున్నారు.

ఎన్నికల్లో రైతురుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీ పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రైతులను మోసం చేశాడు. అరకొర మాఫీతో రైతులను దగా చేశాడు. ఇక డ్వాక్రా సంఘాల అప్పులను గురించి అసలు పట్టించుకోలేదు. 2014లో అధికారంలోకి వచ్చే నాటికి డ్వాక్రా మహిళలకు రూ.14,204 కోట్లు రూపాయలు చంద్రబాబు మాఫీ చేయాల్సి వుంది. దానికి అయిన వడ్డీ రూ. 3,036 కోట్లు. దీనిని పూర్తిగా విస్మరించడంతో అనేక డ్వాక్రా సంఘాలు ఆర్థికంగా ఇబ్బందుల్లో పడ్డాయి. డ్వాక్రా మహిళలు బ్యాంక్ రుణాలను, వడ్డీలతో సహా చెల్లించి అప్పుల పాలయ్యారు.

వైయస్ఆర్ ఆసరా పథకంను ప్రారంభిస్తున్న ఈ శుభ తరుణాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల వద్ద ప్రజలు వీక్షించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఒక పండుగ వాతావరణంలో ఈ రాష్ట్రంలోని మహిళలకు పెద్ద ఎత్తున మేలు చేసే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలని కోరుకుంటున్నాం.

చంద్రబాబు వల్ల రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలపై ప్రజల్లో నమ్మకం పోయింది. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం వల్ల ఎన్నికల మేనిఫేస్టోలపై ప్రజలకు గౌరవం సన్నగిల్లింది. ఈ తరుణంలో మళ్ళీ రాజకీయ హామీలపై ప్రజల్లో విశ్వసనీతయను సీఎం వైయస్ జగన్ నిలబెడుతున్నారు. ఎన్నికల సందర్భంగా మాట ఇస్తే, దానిని నెరవేరుస్తారనే నమ్మకాన్ని తీసుకువచ్చారు.

ఈ ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనికి చంద్రబాబు ఎన్ని అడ్డంకులు, కుతంత్రాలు, కుయుక్తులతో అడ్డుకుంటున్నారో ప్రజలు గమనిస్తున్నారు. పేదలకు ఇళ్ళ స్థలం ఇద్దామంటే, కోర్ట్‌లకు వెళ్ళి దానిని అడ్డుకున్నారు. ఈ రాష్ట్రంలో సంక్షేమం జరగకూడదు, ప్రజలకు అభివృద్ధి చేరువ కాకూడదనే దుర్మార్గపు బుద్ధితో, రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. దానికి తమకు అనుకూలమైన మీడియాతో ప్రభుత్వంపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారు.

అంతర్వేదికి మంత్రులు వెళ్లిన సందర్భంలో అల్లరి మూకలు మంత్రుల పర్యటనలో ధర్నాలు చేశాయి. పక్కనే వున్న చర్చిపై రాళ్ళు రువ్వారు. ఏ రాజకీయ పార్టీ అయినా చర్చిపై రాళ్ళు రువ్వడాన్ని ఇప్పటి వరకు ఖండించిందా? ఈ రాష్ట్రంలో మత సంఘర్షణలు జరగాలని వారు కోరుకుంటున్నారా? ఇదేనా వ్యవస్థ మీద వారికి వున్న చిత్తశుద్ది? భగవంతుడిపై భక్తి వున్న వారు ఇటువంటి కార్యక్రమాలు చేస్తారా? ఇటువంటి వారిని ప్రభుత్వం ఉపేక్షించవచ్చా? ఎవరి మతాన్ని వారు గౌరవించుకుంటారు. కానీ రాళ్ళు విసిరే సంస్కృతిని సమర్థించవచ్చా? అని మంత్రి బొత్స ప్రశ్నించారు.

## ఈ నెల 14న కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల ధర్నా

కాకినాడ : వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాపిత ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో 14న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాతాడ నవీన్ రాజ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్లుమల్లు ఏలియా, షేక్.సలీమ్ ఒక ప్రకటన విడుదల చేశారు.కోవిడ్ బాధిత జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలికోవిడ్ బారిన పడ్డ జర్నలిస్టులందరికీ నెలకు రూ.25 ఆర్థిక సహాయం అందించాలి. కోవిడ్‌తో మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి.అన్ని ప్రాంతాల్లోనూ జర్నలిస్టులకు టెస్టులు నిర్వహించి వెంటనే ఫలితాలు ప్రకటించే ఏర్పాటు చేయాలి. కోవిడ్ బాధిత జర్నలిస్టుల కోసం జిల్లాలోని ఆసుపత్రుల్లో ప్రత్యేక బెడ్స్ కేటాయించి మెరుగైన చికిత్స అందించాలి.ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన జర్నలిస్టులకు రీ-ఎంబ్స్మెంట్ ఇవ్వాలి. వెంటనే కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి. జర్నలిస్టు హెల్త్ కార్డులు పునరుద్ధరించాలి. ప్రభుత్వ ఆరోగ్య బీమా పరిధిని రూ.10లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలి.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం విస్పష్టమైన ప్రకటన చేయాలనే డిమాండ్‌లతో 14న కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించనున్నామన్నారు. జర్నలిసులందరూ ఆందోళనలో పాల్గొని జయప్రదం చేయాలని, భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరిస్తూ కోవిడ నుండి తగిన రక్షణలతో ఈ ఆందోళన నిర్వహించడం జరుగుతుంది.

## సమస్యలు పరిష్కరం కోరుతూ ఆర్ఎం కు వినతి

విశాఖపట్నం : విశాఖపట్నం రీజియన్ పరిధిలో ఉన్న అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరిచాలని ప్రజా రవాణా శాఖ, వై.ఎస్.ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (45/2020) రీజియన్ కమిటీ విశాఖ రీజినల్ మేనేజర్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రీజినల్ అధ్యక్ష, కార్యదర్శి ఎ.వి.వి.సత్య నారాయణ, జి.పి.రావులు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కోవిడ్-19 నిర్మూలనకు జిల్లా యంత్రాంగం సమద్దవంతంగా పనిచేస్తున్నారని, మస్కులు, శానిటేజర్లు పంపిణీ చేయడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందుకు వై.ఎస్.ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరుపున యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ద్వారకనగర్ బస్సు స్టేషన్ నుండి రాజమండ్రి, కాకినాడ, అమలాపురం, తణుకు, నర్సాపురం, భీమవరం తదితర సర్వీసులు మద్దిలపాలెం బస్సు స్టేషన్ నుండి ఆపరేట్ చేస్తున్నారు. సుమారు 10 బస్సులు నైట్ హల్ట్ గా ఉంటున్నాయి, విధులు నిర్వహించే ఉద్యోగులకు మంచాలు గాని, వసతి సౌకర్యాలు గాని సరిపడే విధంగా లేవు. ఇక్కడ నుండి చివరి బసు రాత్రి 10.30 నిమిషాలు కాగా మొదటి బసు ఉదయం 04.00 గంటలు బయలు దేరుతున్నాయి. స్టేషన్ లో ఉన్న టాయిలెట్స్ రాత్రి 8.00 గంటలకు మూసివేస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలు, మహిళా ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలు నుండి వచ్చిన వారు విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం, సాలూరు, పాలకొండ, పలాస, టెక్కలి తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే నగరం బస్సులు మారుతున్నారు. ప్రస్తుతం పై ప్రాంతలకు వెళ్లే బస్సులు ద్వారకనగర్ బస్ స్టేషన్ నుండి వెళ్లడం, టిక్కెట్ ఇచ్చేవారు లేకపోవడంతో మద్దిలపాలెం బస్ స్టేషన్ అపకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయిలో స్టేషన్ మేనేజర్ లేకపోవడంతో ఇక్కడ అనేక సమస్యలు వస్తున్నాయి, స్టాగ్నషన్ ఇంక్రిమెంట్లు ఇంకా చాలా మంది ఉద్యోగులకు కలవలేదు. రీజియన్ లో రిక్వెస్ట్ ట్రాన్సఫర్ లు క్లియర్ చేయాలని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ, వారి సినియార్టీ తెలిసే విదంగా లిస్ట్ ను ప్రతి 6 మాసాలు ఒకసారి అన్నీ డిపో నోటీస్ బోర్డులో పొందుపరచాలి అని విజ్ఞప్తి చేశారు. అలాగే తేదీ 01-01-2020 నుండి ఆర్టీసీ ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా మరేరు, ప్రభ్యత్వ కార్యాలయంల్లో ముఖ్యమంత్రి ఫోటోలు అనాయాసంగా ఉన్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన ప్రజా రవాణా శాఖ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఫోటోలు పెట్టుకొనుటకు అనుమతి ఇప్పించాలని కోరారు.


## విద్యాసంస్థలు ట్యూషన్ ఫీజులే వసూలు చేయాలి

- బీజేపీ నాయకులు సోషల్ మీడియా ఛైర్మన్ సన్‌మూర్తి

విశాఖపట్నం : కోవిడ్ 19 కారణంగా ఆర్థికంగా చితికిపోయిన తల్లిదండ్రులనుంచి ట్యూషన్ ఫీజులు మాత్రమే వసూలు చేయాలని, మరే ఇతర ఫీజులు వసూలు చేయరాదని బిజెపి నాయకులు సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి విద్యా సంస్థలకు, పాఠశాలలకు సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా ట్యూషన్ ఫీజుకు అదనంగా ఇతర మొత్తాలు చెల్లించమని ఏ విద్యాసంస్థ కోరినా వెంటనే విద్యాశాఖకు ఫిర్యాదు చేయాలనీ పేర్కొన్నారు. పాఠశాలలు మొండి వైఖరి ప్రదర్శించి ఫీజులు ఎదో రకంగా వసూలు చేయాలనీ ప్రయత్నిస్తే తక్షణ చర్యలు చేపట్టాలని డీఈఓను కోరారు. టింపనీ తల్లిదండ్రులంతా పాల్గొన్న వర్చ్యువల్ సమావేశంలో (జూమ్ మీటింగ్) సన్ మూర్తి మాట్లాడుతూ ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తూ టీచర్లకు 50 శాతం వేతనాలు చెల్లిస్తున్న తరుణంలో పాఠశాలల యాజమాన్యాలకు కొంత ఆర్థిక సహకారం అందించేందుకు ఈ ట్యూషన్ ఫీజులు చెల్లించడానికి తల్లిదండ్రులంతా అంగీకరించారని అయితే కొన్ని పాఠశాలలు పట్టుబట్టి మొత్తం ఫీజు చెల్లించాలని వత్తిడి చేస్తున్నాయని అటువంటి వాటికీ ఖచ్చితమైన నిభందనలు విద్యాశాఖ జారీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ప్రతినిధులు ఎం వి రాజశేఖర్, సూర్య, సాంబశివ రావు తదితరులు పాల్గొని టీచర్లద్వారా విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని ఆన్లైన్లో డిమాండ్ చేస్తుండడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## సునీల్‌కుమార్‌రెడ్డి దర్శకత్వంలో కొత్త చిత్రానికి టైటిల్ ఖరారు

- ప్రధాన పాత్రలో గాజువాక బుల్లోడు



గాజువాక : సొంతవూరు, గంగపుత్రులు, గల్ఫ్ వంటి సామాజిక ఇతివృత్తాలతో సినిమాలు చేసే పి.సునీల్ కుమార్ రెడ్డి తాజాగా మరో సామాజిక అంశాన్ని కథావస్తువుగా 'వలస' పేరు ఖరారు చేస్తూ మరో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కళాకార్ ప్రొడక్షన్స్ సమర్పణలో శ్రావ్య ఫిలిమ్స్ పతాకంపై యక్కలి రవీంద్రబాబు నిర్మాతగా ఈ చిత్రం రూపు దిద్దుకుంటుంది. కరోనా కారణంగా దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించడం వలన రోడ్డున పడ్డ కోట్లాది వలస కూలీల జీవితాన్ని చూపించే ఒక ప్రయత్నం 'వలస' చిత్రం. ఒక రొమాంటిక్ క్రైమ్ కథ, రొమాంటిక్ క్రిమినల్స్ వంటి చిత్రాలతో యూత్‌కి బాగా దగ్గరైన మనోజ్ నందం, వినయ్ మహాదేవ్ నటించిన ఈ చిత్రంతో తేజు, గౌరీ హీరోయిన్లుగా పరిచయమవుతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో ఉంది. త్వరలో అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ప్రధాన పాత్రలో గాజువాక బుల్లోడు...."వీలైతే ప్రేమిద్దాం" చిత్రం తో వైజాగ్ లో మంచి స్థానం సంపాదించుకున్నా గాజువాక కు చెందిన తులసి రామ్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో ప్రేక్షుకులను అలరించబోతున్నాడు. అలాగే తనీషా, మనీషా, ఎఫ్ ఎం బాబాయ్, సముద్రం వెంకటేష్, నల్ల శీను, మల్లిక, చిన్నారి, సాజిద్, రామన్, వాసు, రమణి తదితరులు నటించిన ఈ చిత్రానికి ప్రవీణ్ ఇమ్మడి సంగీతం అందిస్తుండగా.. నరేష్ కుమార్ మడికి కెమెరా, ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం పి. సునీల్ కుమార్ రెడ్డి.

## హిందూదేవాలయాలు ఆస్తులపై దాడులను నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి



ములగాడ: రాష్ట్ర ప్రభుత్వంఅంతర్వేది ఘటనతో పాటు, వరుసగా హిందూ దేవాలయాలపై, వాటి ఆస్తులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో, నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ పశ్చిమ బీజేపీ శ్రేణులు నిరసన దీక్ష నిర్వహించారు. గాజువాక ఆర్ టి సి డిపో ప్రధాన రహదారి వద్ద నిర్వహించిన ఈ దీక్షలో రాష్ట్ర బీజేపి కార్యనిర్వాహక సభ్యులు పాలిమేర శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం హిందువుల దేవాలయాలపై జరుగుతున్న దాడులను నివారించడంలో పూర్తిగా విఫలమైందని మండి పడ్డారు. తక్షణమే జరిగిన సంఘటన పై పూర్తి దర్యాప్తు చేపట్టి భాద్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత మోర్చ ఉపాధ్యక్షులుకోకిల గడ్డ విజయ్ బాబు, 59 వ వార్డు బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి పాలిమేర హరిత, డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు కొలురి గురుమూర్తి, భగవాన్, బిజెపి జనసేన కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి.... దర్యాప్తు వేగవంతం చేయాలి

-ధర్మాన్నిరక్షిద్దాం-మత సామరస్యాన్ని కాపాడుకుందాం" -గాజువాక జనసేనాపార్టీ కన్వీనర్ కోన తాతారావు



గాజువాక : దేవత మూర్తుల ఉత్సవరధాల విధ్వంసం,అంతర్వేది సంఘటనల పై దర్యాప్తులో ప్రభుత్వం విఫలం,సమాజం పై దాడులకు నిరసనగా రాష్ట్ర జనసేన, బీజేపీ పిలుపు మేరకు, గాజువాక జనసేనాపార్టీ కన్వీనర్ కోన తాతారావు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం 10 నుంచి 11గంటల వరకు గాజువాక జనసేనాపార్టీ శ్రేణులు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాక జనసేనాపార్టీ కన్వీనర్ కోన తాతారావు మాట్లాడుతూ దేవాలయాలలో విధ్వంసం జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండి పడ్డారు. అడిగినవారి గొంతు నొక్కేస్తున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే దర్యాప్తు చేపట్టి సంఘటన కు కారణమైన వారిని చట్టపరమైన శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లంకల మురళిదేవి, రెయ్యి రత్నం,ముమ్మన మురళి,కాద శ్రీను, మూర్తి,ఆర్మీ గోవింద్, సంద్రాన భాస్కర్,చిర్రాజు,అల్లు రామారావు ముసలయ్య, నూకరాజు, డిల్లేశ్వరవు,దుర్గారావు,సారిపల్లి శ్రీనివాస్, కోన రమణ అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## కరోనా సమయంలో విఎస్ఇజెడ్ విశేష సేవలు

- 5 నెలల్లో 36 కోట్ల ఎగుమతులు - జీవీఎంసీ కి 38 లక్షల విరాళం
- విసెజ్ కమిషనర్ అవుల రామ్మోహన్ రెడ్డికి హెచ్‌డిఎఫ్‌సి సత్కారం



విశాఖపట్నం : కరోనా వంటి విపత్కర పరిస్థితులలో విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి విశేష సేవలు అందించిందని విఎస్ఇజెడ్ డెవలపెమెంట్ కమిషనర్ అవుల రామ్మోహన్ రెడ్డి చెప్పారు. దువ్వాడలోని విఎస్ఇజెడ్‌లోని పరిపాలన భవనంలో గురువారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వైజాగ్ క్లస్టర్ ఆద్వర్యంలో విఎస్ఇజెడ్ డెవలపె మెంట్ కమిషనర్ రామ్మోహన్ రెడ్డి, జాయింట్ డిసి కిరణ్ బాబు, డిప్యూటీ డిసి ఫణి, కస్టమ్స్ అధికారి కె శంకర్‌లను సన్మానించి మెమెంటోలను ప్రధానం చేశారు. హెచ్‌డిఎప్‌సి ప్రాంతీయ హెడ్ ప్రవీణ్ , సుధాకర్, సుమంత్, ల ఆధ్వర్యంలో కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా వారిని సత్కరించారు.. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విసెజ్‌లోని అందరు అధికార్లు సిబ్బంది, సమిష్టికృషి ద్వారా ఫార్మా కంపెనీలకు అవసరమైన అనుమతులు సకాలంలో ఇవ్వడం జరిగిందన్నారు. దీని కారణంగా లారస్ లాబ్స్ 11.47 మిలియన్ల హెచ్‌సిఓ టాబ్లెట్లు యుఎస్ఎ , దక్షిణ అఫ్రికా, సింగపూర్ , బెల్జియం మొదలైన దేశాలకు ఎగుమతి చేయగలిగిందన్నారు. అనేక పరిశ్రమలకు సంబంధించి ఫేస్ మాస్కలు,ఫేస్ షీల్డ్స్, పిపిఇ కిట్లు ,షూ కవర్‌లు తయారీకి అనుమతులు లాక్ డౌన్ సయంలోనే ఇవ్వడం జరిగిందన్నారు. ఇంత వరకు కోవిడ్‌కు సంబంధించి 319000 సామాగ్రి పంఫిణీ చేయగా ఇంకా 6.98 లక్షల విలువైన సామాగ్రి అందుబాటులలో వున్నట్టు పేర్కొన్నారు. విసెజ్ యూనిట్లు తరుపున వలస కార్మికుల కోసం జీవీఎంసీ కి 38 లక్షల విరాళం అందించినట్టు చెప్పారు. విసెజ్ స్పాన్సర్ షిప్‌లతో పేదలకు 5వేల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. శానటరీ కిట్లను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. హెచ్‌డిఎప్‌సి ప్రాంతీయ ప్రతినిధి ప్రవీణ్ మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణకు విశేషంగా కృషి చేస్తున్న అధికార్లు ,స్వచ్ఛంద సంస్థలను గుర్తించి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఓఎన్‌హెచ్ పురస్కారాన్ని అందచేస్తోందన్నారు. విసెజ్ యూనిట్ల ద్వారా గడిచిన 5 నెలల్లో 36వేల కోట్ల ఎగుమతులతో 24శాతం వృద్ధి సాధించడం అభినందనీయం అన్నారు. అంతేకాక సెజ్‌ల ద్వారా సుమారు 4 లక్షల మంది ఉపాధి పొందడం విశేషమన్నారు.

# ఉద్యానవన విశ్వవిద్యాలయ స్థలాన్ని పరిశీలించిన సభాపతి



శ్రీకాకుళం : బూర్జ మండలం పెద్ద పేట వద్ద ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ప్రతిపాదించిన స్థలాన్ని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం గురు వారం పరిశీలించారు. పెద్దపేటలో ప్రస్తుతం ఉన్న వ్యవసాయ విత్తనాభివృద్ధి క్షేత్ర స్థలంలో ఉద్యానవన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగింది. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ పెద్ద పేట విత్తనాభివృద్ధి క్షేత్రం ప్రసిద్ధి చెందిన విత్తన క్షేత్రమన్నారు. ఇటువంటి ప్రదేశంలో ఉద్యానవవ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం సముచితమని పేర్కొన్నారు. ఉద్యానవవ విశ్వవిద్యాలయం, పరిశోధన కేంద్రం ఏర్పాటు వై.యస్.ఆర్ ఆశయమని పేర్కొంటూ సుమారు 50 నుంచి 80 ఎకరాలు స్థలం యూనివర్శిటీ ఏర్పాటుకు అవసరమని చెప్పారు. అధికారులు ఇప్పటికే సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక అందించారని తెలిపారు. విశ్వవిద్యాలయం వలన రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటును ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొంటూ ఇటు రైతులకు, అటు ఆధునిక ఉద్యాన విద్యను అభ్యసించుటకు విద్యా ర్థులకు ప్రయోజనకరంగా ఉంటుం దని చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటు వలన ఈ ప్రాంత వాసులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తుందని ఆయన తెలిపారు. సరుబుజ్జిలిలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల రానుందని, తోగరంలో అగ్రికల్చర్ పాలిటెక్ని రానుందని ఆయన తెలిపారు. ఆమదాలవలస మండలం మునగవలస గ్రామం వద్ద నైపుణ్య అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కళాశాలలు ఏర్పాటు వలన ఆమదాలవలస ప్రాంతం విద్యా హబ్ గా మారుతుందని సభాపతి పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రాధాన్యతను కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి గొప్ప మానవతావాది అని అన్నారు. ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులకు అండగా సానుకూలంగా ఉంటుందని ఆయన చెప్పారు. అంతకముందు ఆమదాలవలసలో నాగావళి ఏడమ కాలువ (నారాయణపురం హై లెవెల్ ఛానల్) శివారు గ్రామాలైన కొర్లకోట ,రావికంటిపేట, కుద్దిరామ్ తదితర గ్రామాలకు నీరు రాక పంటలు ఎండిపోతున్నాయని రైతులు సభాపతి దృష్టికి తీసుకురాగా వెంటనే జలవనరుల శాఖ ఇంజనీర్లను పిలిపించి రైతులు, అధికారులతో సమీక్షించారు.

సుమారు 12 వందల మంది రైతులకు చెందిన రెండు వేల ఎకరాలకు నీరు అందడం లేదని, గెడ్డలో గుర్రపుడెక్క ఉండటంతో నీటిపారుదల లేక ప్రతి సంవత్సరం ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు వివరించారు. గతంలో సొంత నిధులతో పనులు చేయించామని, ప్రస్తుతం శాశ్వత పరిష్కారం చూపించాలని జలవనరుల శాఖ ఇంజనీర్లను సభాపతి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏపిఎంఐపి ప్రాజెక్టు డైరక్టర్ ఏ.వి.ఎస్.వి.జమదగ్ని, సహాయ ప్రాజెక్టు డైరక్టర్ టి.వి.వి.ప్రసాద రావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్త డా.చిన్నం నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీరు డి.శ్రీనివాస్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు గని రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐ మీద నమ్మకం ఎలా కలిగిందో

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు



తాడేపల్లి : అంతర్వేది ఆలయ రథం దగ్ధం కావడం దురదృష్టకరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు తెలిపారు. అంబటి రాంబాబు గురువారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. అంతర్వేది సంఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించి ఈవోను వెంటనే తొలగించిందని పేర్కొన్నారు. కొత్త రథాన్ని తయారు చేయడం కోసం ప్రభుత్వం 95 లక్షల రూపాయిలు కేటాయించిందని తెలిపారు. దోషులు ఎంతటివారైనా వదిలేదని లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తున్నాయని, మతాలు మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయని విమర్శించారు. కాగా మంత్రులు సంఘటన స్థలానికి వెళ్ళినప్పుడు కొంతమంది రచ్చ చేయాలని చూసారని, కొన్ని శక్తులు ప్రవేశించి మరొక ప్రార్ధన మందిరం మీద రాళ్లు వేశారని మండిపడ్డారు.

భక్తుల ముసుగులో కొంతమంది మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఎమ్మెల్యే అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఏపీలో జరుగుతున్నాయని, రూ. 60 వేల కోట్ల రూపాయల సంక్షేమ కార్యక్రమాలు 6 కోట్ల మందికి అందుతున్నాయని తెలిపారు. కాగా సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రికి అన్ని కులాలు, మతాలు సమానమేనని తెలిపారు. మరోవైపు తిరుపతి వెళ్లే బస్సు టికెట్లు మీద అన్యమత ప్రచారం చేసి దాన్ని వైఎస్సార్ సీపీ మీద నెట్టే ప్రయత్నం చేసి చంద్రబాబు నవ్వుల పాలయ్యారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబటి రాంబాబు గుర్తు చేశారు. ప్రభుత్వం మీద ఎందుకు నిరసన చేయాలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పాలని అన్నారు.

విధ్వంసాలు, విద్వేషాలు సృష్టించింది చంద్రబాబు ప్రభుత్వమేనని, హిందుత్వం గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని ధ్వజమెత్తారు. విజయవాడలో 39 పురాతన దేవాలయాలను కులదోయించిన చరిత్ర చంద్రబాబుదని గుర్తు చేశారు. దైవభక్తి లేని వ్యక్తి చంద్రబాబేనని గతంలో సీబీఐ రాష్ట్రంలో అడుగు పెట్టడానికి వీల్లేదన్న బాబుకు సీబీఐ మీద ఇప్పుడు నమ్మకం ఎలా కలిగిందో చెప్పాలని ప్రశ్నించారు.

# 20 శాతం మందికి వైరస్ వచ్చి పోయింది

విజయవాడ : రాష్ట్రంలో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతోంది. ఈ క్రమంలో కొందరిలో వారికి తెలియకుండానే వైరస్ వచ్చి తగ్గిపోతుంది. ఇలాంటి వారిని అంచాన వేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా సీరో సర్వైలెన్స్ నిర్వహించింది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఆగస్టు నెలలో రెండు దఫాలుగా ఈ సర్వే నిర్వహించారు. ముందుగా తూర్పుగోదావరి, అనంతపురం, నెల్లూరు, కృష్ణా జిల్లాలో ఆగస్టు 5 నుంచి 15వ తేదీ వరకూ నిర్వహించారు. ఆ తర్వాత ఆగస్టు 26 నుంచి 31 వరకూ మిగిలిన 9 జిల్లాల్లో సర్వే జరిగింది. వీటి ఫలితాలను ప్రభుత్వం ఇవాళ వెల్లడించింది.

ఈ సందర్భంగా కమ్యూనల్ డీసీజ్ ఎంత తీవ్రస్థాయిలో ఉందో తెలుసుకోవడం కోసం సీరో సర్వేలేన్స్ చేపడతారన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కాటంనేని భాస్కర్. కోవిడ్-19 వ్యాప్తిని అంచనా వేయడానికి ఈ సీరో సర్వే చేశామన్నారు. దేశంలో తొలుత హరియాణాలో ఈ సర్వే చేయగా.. ఆ తర్వాత ఏపీలోనే చేశామని తెలిపారు. ఇందుకు గాను రెండు దశల్లో సీరో సర్వే నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో ఐదు వేల మంది శాంపిల్స్ టెస్ట్ చేశామన్నారు. పూర్తిగా ఏ లక్షణాలు లేని వారి మీద కూడా ఈ సర్వే చేపట్టామన్నారు. కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ.. 'అనంతపురం, కృష్ణా, నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లాలో ఆగస్టు 5 నుంచి 15 వరకు మొదటి దశ సర్వే లెన్స్ నిర్వహించాం. దీనిలో భాగంగా 3500 మంది శాంపిల్స్ సీరో సర్వే చేశాం. ఆ తర్వాత రెండో దశలో భాగంగా ఆగస్టు 26 నుంచి 31 వరకు మిగతా జిల్లాల్లో 5వేల మందికి చొప్పున సర్వే చేశాం. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఒక రౌండ్ సిరో సర్వే పూర్తయ్యింది. దీని వల్ల ఇప్పటికే 19.7శాతం మందికి ఇన్ఫెక్షన్ వచ్చి తగ్గిపోయిట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతంలో 18.2 శాతం.. పట్టణ ప్రాంతంలో 22.5 శాతం.. కంటైన్మెంట్ జోన్‌లలో 20.5 శాతం.. నాన్ కంటైన్మెంట్ జోన్‌లలో19.3 శాతం.. హై రిస్క్ పాపులేషన్ జోన్లలో 20.5 శాతం మందికి ఇన్‌ఫెక్షన్ వచ్చి తగ్గిపోయినట్లు తెలుస్తోంది అన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయ రిక్రూట్‌మెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజాశంకర్



విశాఖపట్నం : గ్రామ, వార్డు సచివాలయ రిక్రూట్ మెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజా శంకర్ అన్నారు. గురువారం నాడు స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సిబ్బంది రిక్రూట్ మెంట్ పరీక్షలు నిర్వహించే అధికారులు, పరీక్షలు ప్రారంభానికి ముందు, జరుగుతున్న సమయంలో , పూర్తయిన తర్వాత చేయవలసిన పనుల మీద పూర్తి అవగాహనతో శ్రద్ధ తో పని చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సీరియస్ గా తీసుకోవాలని కమిట్ మెంట్ తో పని చేయాలని అన్నారు. గతంలో పరీక్షలు నిర్వహణ లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు జరగకుండా వాటి అనుభవాలను పరిగణలోకి తీసుకొని పరీక్షలు సక్రమంగా సజావుగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు విద్యుత్,గాలి, వెలుతురు సక్రమంగా అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న సచివాలయ ఉద్యోగాల రాతపరీక్షల నిమిత్తం కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా పరీక్షా కేంద్రాలవద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

వ్యాధి విస్తృతంగా ఉన్న సమయంలో పరీక్షలు జరుగుతున్నందున ప్రతీ ఒక్కరూ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతీ అభ్యర్థికీ థర్మల్ స్క్రీనింగ్ నిర్వహించి, శరీర ఉష్ణోగ్రతను తనిఖీ చేయాలన్నారు. శానిటైజర్ వేసి, చేతులు శుభ్రం చేసుకున్న తరువాతే లోపలికి పంపించాలని చెప్పారు. మాస్కులు ధరించిన వారిని మాత్రమే లోపలికి అనుమతించాలని, అవసరమైతే ఉపయోగించడానికి ప్రతీ కేంద్రంలో మాస్కులను కూడా రిజర్వులో ఉంచాలని సూచించారు. కోవిడ్ పాజిటివ్ రోగులు పరీక్షలు రాసేందుకు అనుగుణంగా ప్రతీ పరీక్షా కేంద్రం వద్దా ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు.

ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద ఒక ఎఎన్ఎంను ఏర్పాటు చేయాలని, శానిటైజర్లు, మాస్కులు, థర్మల్ థర్మామీటర్లు, పల్స్ ఆక్సీమీటర్, అవసరమైన మందులను కూడా సిద్దంగా ఉంచాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకొనేందుకు వీలుగా ఆర్‌టిసి అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ పరీక్షల వివరాలను, చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నామని, మొత్తం 1,50,441 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు, ఉదయం 10 నుంచి 12.30, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటలు వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతీ అభ్యర్థి కనీసం 45 నిమిషాలముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉందన్నారు. పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 512 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల మధ్య భౌతిక దూరాన్ని పాటించేందుకు అనువుగా పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పరీక్షా కేంద్రాలను క్లస్టర్లుగా విభజించి, ప్రతీ క్లస్టర్‌కు ఒక స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా అధికారిని నియమిస్తున్నట్లు చెప్పారు. అలాగే సెంటర్ల స్పెషల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఛీఫ్ సూపరింటిండెంట్లు, అదనపు ఛీఫ్ సూపరింటిండెంట్లు, హాల్ సూపరింటిండెంట్లను, ఇన్విజిలేటర్లను నియమించినట్లు వారికి సమగ్ర శిక్షణ ను ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జీవియంసి కమీషనర్ జి.సృజన, డి ఆర్ ఓ ఎ.ప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ నాగార్జున సాగర్, డిపిఓ కృష్ణ కుమారి, డిఎంహెచ్ఓ విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఎ. పీడీ విశ్వేశ్వరరెడ్డి, డీఈవో లింగేశ్వర రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్ ఆసరా వారోత్సవాలు ఘనంగా జరపాలి

- వార్డులలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన కల్పించాలి
- వైకాపా ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు పిలుపు



సీతమ్మధార : మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ప్రతీ వార్డులో ఘనంగా నిర్వహించి వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు జరపాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఉత్తర నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో గల పార్టీ ముఖ్య నాయకులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అత్యంత ఆనందోత్సాహాల నడుమ 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 7 రోజుల పాటు వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు జరపాలని కె కె రాజు అన్నారు. ఈ వారోత్సవాల్లో మీరు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని అందరూ పాల్గొనే విధంగా చూడాలని కోరారు.వార్డులలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ అభ్యర్థులు , వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బీరుట్‌లో మరో భారీ ప్రమాదం!



బీరుట్ : లెబనాన్ రాజధాని బీరుట్‌లో మరోసారి భారీ ప్రమాదం చోటుచేసుకుంది. గత నెలలో బీరుట్ ఓడరేవులో 3వేల టన్నుల అమ్మోనియం నైట్రేట్ పేలుళ్లతో నెలకొన్న విషాదం ఇంకా వెంటాడుతున్న నేపథ్యంలో తాజాగా భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో అగ్నికీలలు ఎగసిపడి దట్టమైన పొగలు ఆకాశంలో కమ్ముకున్నాయి. ఇంజిన్ ఆయిల్, వాహనాల టైర్లను నిల్వ చేసే గోదాంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్టు అక్కడి సైన్యం తెలిపింది. ఈ ప్రమాదానికి కారణాలేమిటి? ఎంత నష్టం జరిగిందనే విషయాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఆగస్టు 4న అమ్మోనియం నైట్రేట్ నిల్వ చేసే గోదాంలో భారీ పేలుళ్లు సంభవించిన ఘటనలో 190 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 6500 మంది గాయపడిన ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అంతేకాకుండా వేలాది భవంతులు ధ్వంసమైయ్యాయి. ఆ భయమే ఇంకా జనాన్ని వెంటాడుతున్న పరిస్థితుల్లో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com